


3 లో...

పత్తాలేని వైద్యులు.. ఇబ్బందుల్లో రోగులు

కూచినపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇష్టానుసారం

తీర ప్రాంత ప్రజలకు సకాలంలో అందని వైద్యం




# అన్నదాతలు అధైర్యపడొద్దు

## కాలువకు గండ్లను యుద్ధప్రాతిపదికన పూడ్చివేస్తున్నాం

## రెండు రోజుల్లో అయకట్టుకు నీరు విడుదల

## కొమ్మమూరు కాలువ అయకట్టు రైతులకు ఎమ్మెల్యే ఏలూరి





పర్చూరు, మేజర్‌న్యూస్: కొమ్మమూరు కాలువ ఆయకట్టు రైతాంగం అధైర్య పడవద్దని పంటలకు సాగునీరు అందించేలా చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. కొమ్మమూరు కాలువ ఆయకట్టు అన్నదాతలు సాగునీరు రావడంలేదని, పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని, అధికారులతో మాట్లాడి సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు ఎమ్మెల్యే ఏలూరి దృష్టికి తీసుకువచ్చారు. దీనికి స్పందించిన ఆయన శనివారం ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డిఈ, ఏఈలతో మాట్లాడారు. రైతులెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రతి ఎకరాకు నీరు అందిస్తామని హామీ ఇచ్చారు. వరదల కారణంగా కొమ్మమూరు కాలవపై బాపట్ల సబ్ డివిజన్ పరిధిలో 17 చోట్ల పడిన గండ్లను యుద్ధ ప్రాతిపదికన పూడ్చివేయాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చివరి భూములకు సైతం సాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. గత వైసిపి ప్రభుత్వం హయాంలో రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. గత ఐదేళ్ల కాలవలు మరమత్తులకు నోచుకోకపోవడం వల్ల వరదల కారణంగా కాలువకు గండ్లు పడ్డాయన్నారు. గతంలో వరదల కారణంగా వేలాది ఎకరాల్లో పంట నష్టపోయారని ఏ ఒక్క రైతుకు ఇబ్బంది పడకూడదని లక్ష్యంతో యుద్ధ ప్రాతిపదికన కాలవ మరమతులు చేపడుతున్నట్లు వివరిం చారు. చివర భూములకు నీరు అందించాలనే లక్ష్యంతో కాలువకు 1500 క్యూసెక్కుల నీరు విడుదల విడుదల చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. రైతుల అవసరాలకు అనుగుణంగా నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. రైతులకు సకాలంలో సాగునీరు, ఎరువులు, అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి రైతు ఆనందంగా ఉండటమే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు.

# పల్లెలను ఫ్యాక్షన్ కేంద్రాలుగా మార్చిన వైకాపా నేతలు: మంత్రి గొట్టిపాటి





అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రశాంత పల్లెలను వైకాపా నేతలు ఫ్యాక్షన్ కేంద్రాలుగా మార్చారని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ధ్వజమెత్తారు. అద్దంకి మండలం ధర్మవరంలో శుక్రవారం రాత్రి తెదేపా సానుభూతిపరులు వినాయక నిమజ్జన విగ్రహం ఊరే గింపుగా వెళుతున్న సమయంలో పథకం ప్రకారం మాటువేసి విద్యు త్తు నిలుపుదల చేసి ముందుగానే సిద్ధం చేసుకున్న రాళ్ళు, కర్రలతో వైకాపా నేతలు మూకుమ్మడిగా విచక్షణారహితంగా దాడి చేయడం పిరికిపంద చర్యగా అభివర్ణించారు. జగన్‌రెడ్డి ఓడిపోయినా రక్తచరిత్ర రాస్తూనే ఉన్నాడని, హత్యా రాజకీ యాలు ఇకనైనా ఆపకపోతే పరిణా మాలు తీవ్రంగా ఉంటాయన్నారు. బాధిత కుటుంబాలకు టిడిపి అండగా ఉంటుందని, నిందితు లను వదిలే ప్రసక్తే లేదని తెలిపారు. వైకాపా ఫ్యాక్షన్ దాడులకు చరమగీతం పాడతామని, శాంతి భద్రతలను పరిరక్షిస్తామన్నారు. వైకాపా మూకల దాడిలో తలకు, కంటికి తీవ్రంగా గాయపడిన తెదేపా నేతలు యోగేశ్వరరావు, సుబ్బా రావు, దేవదాసు, శ్రీను, లక్ష్మీనారా యణ, అనూరాధతో పాటు మరో ఐదుగురికి గాయలు కాగా చరవాణి లో మంత్రి పరామర్శించారు.

### దాడుల నేపథ్యంలో పోలీసు పికెటింగ్

అద్దంకి, మేజర్‌న్యూస్: ధర్మ వరంలో శుక్రవారం రాత్రి జరిగిన సంఘటనలో ఇరువర్గాలు ఫిర్యాదు మేరకు శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదయ్యాయి. తెదేపా వర్గీయులు శుక్రవారం రాత్రి వినాయక విగ్రహ నిమజ్జనం జరిగే సమయంలో తెదేపా వర్గీయుల కళ్లలో వైసిపి వర్గీయులు కారం చల్లి కర్రలు, కత్తులు, రాళ్లతో దాడి చేయగా 11 మంది తెదేపా కార్య కర్తలు గాయపడ్డారు. తలకు, కంటికి తీవ్రంగా గాయపడిన యోగేశ్వరరావు, సుబ్బారావు, దేవదాసు, శ్రీను, లక్ష్మీనారాయణ, అనూరాధ తోపాటుమరో ఐదుగురు క్షతగాత్రులకు అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందించి అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం ఒంగోలు ఆసుపత్రికి తరలించారు. ఇదే సమయంలో వైకాపాకు చెందిన వారు ట్రాక్టర్‌తో తొక్కించేందుకు ప్రయత్నించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సంఘటనపై గ్రామానికి చెందిన పచ్చవ శ్రీనివాసరావు ఫిర్యాదు

మిగతా 3లో

# కుట్రలు మాని అభివృద్ధి కోసం పనిచేద్దాం: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: వైకాపా రాజకీయ కుట్రలు మానుకొని రాష్ట్ర అభివృద్ధికి కృషి చేద్దామని, ప్రకృతి ప్రజా పాలనకు అనుకూలంగా ఉందని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. గణనాధుని ఆశీస్సులతో రైతులు పాడిపంటలతో సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని ఆకాక్షించారు. మన కూటమి ప్రజా ప్రభుత్వంలో ప్రకృతి అనుకూలించి పుష్కలంగా వర్షాలు పడ్డాయని డ్యాములన్ని నిండాయని రైతులకు మేలు జరుగుతుందని ఆశాభవం వ్యక్తం చేశారు. దర్శి మండలం తూర్పు చౌటపాలెం గ్రామంలో వినాయకుని ఉత్సవాలలో భాగంగా శనివారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ దర్శి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్ సాగర్ తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొని పూజలు అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ వందరోజుల కూటమి పాలనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మాత్యులు యువతకు స్ఫూర్తి ప్రధాత అయిన లోకేష్‌బాబు సారథ్యంలో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తున్న విషయం చూస్తున్నామన్నారు. పది రోజుల్లో బెజవాడ తుఫాను విపత్తును చేదించిన గొప్ప పాలకుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గత ముఖ్యమంత్రి పాలనను మనం చూసామన్నారు. నిమజ్జనం సమయంలో యువత జాగ్రత్తలు తీసుకొని అప్రమత్తలతో ఉండాలని పెద్దవారు నియంత్రించాలని ఆమె కోరారు.









# వినాయకచవితి వేడుకల్లో ఎమ్మెల్యే దామచర్ల పూజలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ నగరంలోని పలు వినాయక మండపాలను సందర్శించి, స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఒంగోలు నగరంలోని 15వ డివిజన్‌లోని అన్నవరప్పాడు 4వ లైన్ నందు ఏర్పాటు చేసిన వినాయకుని మండపంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అక్కడ నుండి 36వ డివిజన్‌లోని గాయత్రి మందిర్ నందు ఏర్పాటు చేసిన వినాయకుని మండపం నందు పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం 24వ డివిజన్‌లోని బండ్లమిట్ట నాగదేవత దేవస్థానం నందు ఏర్పాటు చేసిన వినాయకుని మండపం నందు పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్కడ నుండి 8వ డివిజన్ పోలీస్ స్టేషన్ ఏదురుగా ఏర్పాటు చేసిన వినాయకుని మండపం నందు పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా కమిటీ నిర్వహకులు ఎమ్మెల్యే దామచర్లకు సాదర స్వాగతం పలికారు. దామచర్ల వెంట పార్టీ నాయకులు పాల్గొన్నారు.






# పత్తాలేని వైద్యులు.. ఇబ్బందుల్లో రోగులు

**కూచినపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇష్టానుసారం**

**తీర ప్రాంత ప్రజలకు సకాలంలో అందని వైద్యం**



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: కూచినపూడి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో వైద్యుల తీరు ఇష్టానుసారంగా మారింది. ఫలితంగా వైద్యం సకాలంలో అందడంలేదనే విమర్శలు వినవస్తున్నాయి. కూచినపూడి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం వైద్య అధికారులు, నర్సులు సిబ్బంది 14 మందితో ప్రతినిత్యం ప్రజలకు వైద్య సేవలు అందించాల్సి ఉంది. శనివారం ఒక హెడ్ నర్సు, ఏఎన్ఎం, సూపర్‌వైజర్, మాత్రమే ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్నారు. ఇద్దరు డాక్టర్లు ఉండాల్సి ఉండగా ఒక డాక్టర్ కూడా ప్రజలకు అందుబాటులో లేరు. ఆరోగ్య కేంద్రానికి వివిధ ఆరోగ్య సమస్యలపై వచ్చిన రోగులు వైద్య అధికారుల కోసం ఎదురుచూసి వెనుదిరిగి వెళ్లిపోతున్నారు. అసలే కురిసిన భారీ వర్షాలు కారణంగా తీర ప్రాంత గ్రామాలలో విశ్వ జ్వరాలు ప్రబలి గ్రామ ప్రజలు ఇబ్బందులకు గురవుతుంటే దీనికి తోడు ఆసుపత్రిలో డాక్టర్లు లేకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తున్నారు. ఈ ప్రభుత్వా ఆరోగ్య కేంద్రానికి కూచినపూడి, బొర్రవారిపాలెం, గరువుపాలెం, ప్రజ్ఞ, కళ్లిపాలెం, కొనపాలెం, అనేక గ్రామాల నుండి ప్రజలు నిత్యం ఆరోగ్య కేంద్రానికి వివిధ రోగాల సమస్యలపై వస్తుంటారు. డాక్టర్లు అందుబాటులో లేకపోవడంతో ప్రైవేట్ ఆసుపత్రులు, ఆర్ఎంపీ డాక్టర్లను ఆశ్రయిస్తున్నారు. బొర్రవారిపాలెంకు చెందిన బొర్రా కృష్ణ అనే వ్యక్తికి ఫిట్స్ రావడంతో ఇబ్బంది పడుతున్న అతనిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకురాగా డాక్టర్లు అందుబాటులో లేకపోవడంతో వేరే ఆసుపత్రికి వెళ్లాల్సివచ్చింది. వైద్య అధికారులు 104 సాకుతో విధులకు ఎగనామం పెడుతున్నారు. ఈ విషయంపై జిల్లా వైద్యాధికారిని వివరణ అడగ్గా ఆరోగ్య కేంద్రంలో కె.ప్రణవి, ఎన్.నాగార్జున ఇద్దరు డాక్టర్లు వైద్య సేవలు అందిస్తున్నారని, వైద్యుడు ఎన్.నాగార్జున సెలవులో ఉండగా కె.ప్రణవి డ్యూటీలో ఉన్నారని చెప్పారు. అయితే 12గంటల వరకు ఆసుపత్రికి వైద్యాధికారి రాలేదు. ఉన్నతాధికారులు స్పందించి కూచనపూడి ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటించి తీర ప్రాంతమైన గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆకట్టుకున్న కళారూపాలు .. గాయకుడు అచ్యుత్‌కి ఘన నివాళి







ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా రంగ భూమి కళాకారుల సంఘం ఆధ్వర్యంలో శనివారం రాత్రి ఎన్టీఆర్ కళాక్షేత్రంలో వివిధ కార్యక్రమాలు జరిగాయి. సభ అధ్యక్షులు గా రంగభూమి సభ్యులు శ్రీ దిగ్విజయ్, ప్రధాన కార్యదర్శి అంగలకుర్తి ప్రసాద్, కోశాధికారి ధేనువకొండ వెంకట సుబ్బారావు నిర్వాహకులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో ముందుగా ఇటీవల మరణించిన జిల్లాకు చెందిన ప్రముఖ గాయకుడు ఘన నివాళులర్పించారు. ఉపాధ్యాయునిగా, గాయకునిగా ఆయన చేసిన సేవలను ప్రస్తుతించారు. అలాంటి గాయకుని కోల్పోవడం కళారంగానికి తీరనిలోటు అని పేర్కొన్నారు. అనంతరం శ్రీ కళా ప్రకాశం వారి నర్తనశాల పౌరాణిక నాటకములో ఒక దృశ్యం, శ్రీకృష్ణ మందిరం పౌరాణిక నాటకాలలోని సన్నివేశాలని అద్భుతంగా ప్రదర్శించారు. నటీనటులగా చిట్టా వెంకట శివప్రసాద్, తిరుమల, అంగలకుర్తి ప్రసాద్ నటించారు. నటించిన నటీనటులు తమ హావభావాలతో, గాత్రధారణతో, పద్యాలాపనతో విశేషంగా ఆకట్టుకున్నారు. నర్తనశాల (కీచక వధ) పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. కళ కార్యక్రమ పరంపరలో భాగంగా ఆచార్య ఆత్రేయ వర్ధంతిని కూడా నిర్వహించారు. ఆయన గురించి కళాకారుడు జాలాది మోహన్ ప్రత్యేక ప్రసంగం చేశారు. మనసు కవిత గుర్తింపబడిన ఆత్రేయ, అతి స్వల్ప పదాలతో అనంతమైన భావాన్ని సృష్టించి తెలుగు సినీ అభిమానుల హృదయంలో శాశ్వతస్థానం సాధించారన్నారు. వర్ధమాన రచయితలు అందరూ ఆయన్ని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. అనంతరం జిల్లాలో పోలీసు ఉద్యోగిగా, రంగస్థల నటునిగా, రచయిత దర్శకునిగా సేవలు అందించిన కెవి సుబ్బారావు వర్ధంతి సందర్భంగా ఆయన గురించి, మరో సీనియర్ రంగస్థల నటుడు దిగ్విజయ్ మాట్లాడారు. సుబ్బారావు ఎన్నో నాటకాలని సృష్టించి జిల్లా నాటక రంగానికి ఉత్తేజమిచ్చాడన్నారు. ఎంతోమంది నటీనటులను రంగస్థలంకి పరిచయం చేసి నాటక కళకు ప్రోత్సాహం అందించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అనేక మంది కవులు కళాకారులు, సాహిత్యవేత్తలు గాయకులు, గాయనిలు పాల్గొన్నారు. కార్యక్రమం యావత్తు స్ఫూర్తివంతంగా కొనసాగి కళాభిమానులను స్పందింపజేసింది.

## 'స్వచ్ఛతా హి సేవ' కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : భారత దేశ ప్రధాన మంత్రి శ్రీకారం చుట్టిన 'స్వచ్ఛ భారత్ మిషన్' కార్యక్రమంలో భాగంగా ప్రతి సంవత్సరం మహాత్మా గాంధీ జయంతి రోజున ఆయనకు నివాళులు అర్పించెందుకు అక్టోబర్ 2వ తారీకున 'స్వచ్ఛ భారత్ దివాస్'గా జరుపుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 17వ తారీకు నుండి అక్టోబర్ 2వ తారీకు వరకు 'స్వచ్ఛతా హి సేవ' కార్యక్రమం ద్వారా ప్రజలు అందరు వారు స్వతంత్రముగా వారి చుట్టుపక్కలా పరిసరాలు అన్ని శుభ్రంగా ఉంచుకొనవలసినదిగా తెలిపియున్నారు. పై కార్యక్రమాన్ని అనుసరించి కమీషనర్, మైనారిటీస్ వెల్ఫేర్, తాడేపల్లి రాష్ట్రం నందు గల చర్చిలు, మసీదుల నందు శుభ్రతా కార్యక్రమాలు జరిపి పరిసరములు శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ప్రకాశం జిల్లా నందు గల చర్చిలు, మసీదుల నందు శుభ్రతా కార్యక్రమాలు జరిపి జరిపి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాల్సిందిగా జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖాధికారి బి. నారాయణ పత్రిక ప్రకటన ద్వారా తెలిపియున్నారు.

## పల్లెలను ఫ్యాక్షన్ కేంద్రాలుగా మార్చిన వైకాపా నేతలు: మంత్రి గొట్టిపాటి

**మొదటి పేజీ తరువాయి** మేరకు వైకాపాకు చెందిన ఎం.కోటేశ్వరరావు, టి.కోటయ్య, అంజయ్య, అవిశన ప్రభాకరరెడ్డితో కలిపి మొత్తం 12 మందిపై హత్యాయత్నం కేసు నమోదైంది. ఇదే సంఘటనపై వైకాపాకు చెందిన తాళ్లూరి వెంకటకృష్ణ ఫిర్యాదు మేరకు గ్రామానికి చెందిన సీహెచ్ రాజేంద్రతో పాటు మరో 16 మంది కలిసి తాము ఏర్పాటు చేసుకున్న విగ్రహం వద్దకు రాగానే గొడవ పెట్టుకుని దాడి చేసినట్లు చెప్పారు. కర్రలు, రాడ్లు, రాళ్లతో దాడి చేయగా ఐదుగురికి స్వల్ప గాయాలయ్యాయి. ఇదే సమయంలో వైకాపా నేతకు చెందిన పెట్రోలు బంకు అద్దాలు ధ్వంసం, మోటార్ సైకిల్ దగ్ధం చేసినట్లు, ట్రాక్టరును ధ్వంసం చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ రెండు సంఘటనలపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదయ్యాయి.

## దాతృత్వాన్ని చాటుకున్న షాలెం రాజు



అమృతలూరు(భట్టిప్రోలు), మేజర్‌న్యూస్: అమృతలూరు మండలం మూల్పూరు గ్రామంలో గాదెపోగు నాగేంద్ర కుమారుడు గాదెపోగు విక్రమ్ శనివారం ఉదయం మరణించడం జరిగింది.ఆవార్త విన్న గ్రేస్ ఫౌండేషన్ అధినేత ఖైతేపల్లి షాలెంరాజు వెంటనే స్పందించి మృతుని ఇంటి వద్దకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం మృతుని మట్టి ఖర్చుల నిమిత్తం 5000 రూపాయలు షాలేం రాజు అందించారు. ఈ కార్యక్రమంలో పెరవలి మస్తాన్,పులివర్తి ఏసోబు,కూచిపూడి చంటి, రాఘవులు మరియు గ్రేస్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## 17న నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ: డాక్టర్ విజయమ్మ



బాపట్ల మేజర్‌న్యూస్: జాతీయ నులి పురుగుల నివారణ దినం సందర్భంగా ఈ నెల 17న పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ కార్యక్రమం జరుగుతుందని బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ వెల్లడించారు. మధ్యాహ్నం బోజనం అనంతరం 1-2 సంవత్సరాల వయసు వారికి ఆల్బెండ జోల్ అరమాత్ర, 2-19 సంవత్సరాల వారికి పూర్తి మాత్ర ఇవ్వాలని సంబంధిత అధికారులకు సూచించారు.

## 59వ రోజు 'డొక్కా సీతమ్మ' అన్నదానం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు నగరంలో డొక్కా సీతమ్మ అన్నదాన కేంద్రం నందు 59వ రోజు నిర్విరామంగా ఉచిత భోజన సదుపాయాన్ని కల్పించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు జనసేన పార్టీ ప్రచార కమిటీ కోఆర్డినేటర్ జడ బాల నాగేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నం పేదలకు, కూలీలకు భోజనాన్ని వడ్డించారు. భోజన సదుపాయాన్ని కల్పించేందుకు తమకు సహకరిస్తున్న స్నేహితులకు, శ్రేయోభిలాషులకు, దాతలకు ఈ సందర్భంగా జడా బాల నాగేంద్ర యాదవ్ ధన్యవాదాలు తెలిపారు.







# వైభవంగా గణేష్ నిమజ్జనం

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పలు గ్రామాలలో వినాయక నిమజ్జనాలు యువత అత్యంత ఉత్సాహంతో నిర్వహించారు. నవరాత్రులు వినాయకుడికి పలు రకాలు పూజలు నిర్వహించారు. మండలంలోని పోలవరం గ్రామంలో టిడిపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం శనివారం నిమజ్జనంకు తరలించారు. చంద్రబాబు, లోకేష్, గొట్టిపాటి లక్ష్మి ప్లెక్సీలతో యువత కేరింతలు కొట్టారు. యువత కేరింతల నడుమ డప్పు వాయుధ్యాలు మధ్య బాణా సంచా కాలుస్తూ డిజెల సౌండ్‌లతో వినాయక విగ్రహం ఊరిగింపు జరిగింది. గ్రామ పుర విధుల్లో వినాయక విగ్రహం ఊరిగించాగా భక్తులు హారతులు ఇచ్చారు. యువత కేరింతలు మధ్యలో ఉత్సాహం కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.



# జాతీయ లోక్‌అదాలత్‌లో పలు కేసులు పరిష్కారం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా గిద్దలూరు కోర్టు ఆవరణంలో రెండు బెంచులు ఏర్పాటు చేశారు. బెంచ్ 1 నందు సివిల్ కేసులు పరిష్కరించబడినవి. బెంచ్ 2 నందు క్రిమినల్ కేసులు పరిష్కరించారు. బెంచ్ వన్‌కు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ.ఓంకార్, న్యాయవాద సభ్యులుగా జి.ఆనంద్ కుమార్, చల్లగాలి పోలయ్య వ్యవహరించారు. పర్మినెంట్ ఇంజక్షన్ మూడు కేసులు, పార్టిషన్ కేసు ఒకటి, నగదు కేసులు 16కు 39,70,592, ఈపి కేసులు 5 రాజీ పడగా పరిహారముగా 10,38,890 వేల రూపాయలు, బ్యాంక్ కేసులు 3కు 1,27,000, బి.యస్.న్.ల్. కేసులు 10 కు 7,105 రూపాయలు కక్షి దారులకు అందినవి. బెంచ్ 2కు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రొసైడింగ్ ఆఫీసర్ బి.మేరీ సారా దానమ్మ, న్యాయవాద సభ్యులుగా ఎం. పిచ్చయ్య యాదవ్, డి.సంధ్యారాణి వ్యవహరించారు. భరణం కేసులు 9కు 33,00,000 రూపాయలు, చెక్ బౌన్స్ కేసులు 2కు 3,83,000 వేల రూపాయలు, గృహహింస కేసులు 4 మరియు రాజీ పడదగిన క్రిమినల్ కేసులు 108, అడ్మిషన్ కేసులు 15, ఎఫ్ టి సి కేసులు 242 పరిష్కరింపబడినవి. గిద్దలూరు కోర్టు నందు 418 కేసులు ఈరోజు పరిష్కరించబడినవి.మొత్తము 88లక్షల



26 వేల 587 రూపాయలు కక్షిదారులకు ముట్టినవి. అనంతరం హాస్టల్ సందర్శనలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సు నందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ ఓంకార్ గిద్దలూరు పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖలోని ప్రభుత్వ బాలుర వసతి గృహము ఒకటి, రెండు గిరిజన బాలుర సంక్షేమ స్కూలు, వసతి గృహంను ఆకస్మికముగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ కె.సురేష్, న్యాయవాదులు ఎం.పిచ్చయ్య యాదవ్, కె.రవి ప్రకాష్ బాబు, చల్లగాలి పోలయ్య, ఎంఏ రైడర్ బాబు, జనార్ధన్, జి.ఆనంద్ కుమార్, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూధనరావు, హాస్టల్ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## రాజీ మార్గమే రాజ మార్గం

దర్శి, మేజర్‌న్యూస్: చిన్న గొడవలకు పొయ్యి కేసులు పెట్టుకోవద్దని రాజీ మార్గమే రాజ మార్గం అని సీనియర్ సివిల్ జడ్జ్ ఎస్.శంకర్ రెడ్డి అన్నారు. దర్శిలోని కోర్టుల సముదాయంలో నేషనల్ లోక్ అదాలత్ కార్యక్రమం శనివారం జరిగింది. లోక్ అదాలత్ లో 35 కేసు లు రాజీ అయినట్లు తెలిపారు. 32 క్రైమ్ కేసులు, 2 మైటెన్ కేసులు, ఎన్.ఐ.యాక్ట్ 1 రాజీ జరిగినట్లు మేజిస్టేట్‌లు తెలిపారు. ఎంసి కేసులకు సంబంధించి రూ.16,25,000లు, ఎన్ఐ యాక్ట్‌లో 60వేలు రూపాయలు బాధితులకు ఇప్పించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జ ఎన్.రాధిక, దర్శి జూనియర్ సివిల్ జడ్జ కె.నిఖిత, న్యాయవాదులు బి.చెన్న కేశవులు, ఎం.ఆదినారాయణ, పరిటాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనాలు సజావుగా జరిగేలా చూడాలి



కంభం, మేజర్‌న్యూస్: మండలంలోని లింగాపురం గ్రామంలో వినాయక నిమజ్జనం నిర్వహించు ఇరువర్గాల వారికి కంభం ఎస్సై నరసింహారావు హెచ్చరించారు. వినాయక నిమర్జనాలు నిర్వహించేటప్పుడు ఎవరినైనా రెచ్చగొట్టే విధంగా కానీ, కించపరిచే విధంగా కానీ. లేదా వ్యక్తిగతంగా కానీ మాట్లాడి గొడవలు జరిగే విధంగా ప్రవర్తించిన అట్టివారిపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. నిమజ్జన సమయంలో ఎలాంటి అల్లర్లు లేకుండా శాంతిహితంగా వినాయక నిమజ్జనం నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా హెచ్చరించారు. లేదు మేము కించపరుస్తాం అల్లర్లు సృష్టిస్తాం అంటే ఉపేక్షించేది లేదని అట్టివారిపై నాన్ బెల్ బుల్ కేసులు నమోదు చెయ్యడంతో పాటు రౌడీ షీటు ఓపెన్ చేసి కఠిన శిక్ష పడే విధంగా చర్యలు ఉంటాయి అని తీవ్రంగా హెచ్చరించారు. అలాగే గ్రామానికి చెందిన ఇరు వర్గాలను కంభం తాసిల్దార్ కిరణ్ ఆధ్వర్యంలో బైండోవర్ చేశామని తెలిపారు.

# ఘనంగా జాతీయ బాషా దినోత్సవం

తాళ్లూరు, మేజర్‌న్యూస్: దేశ ప్రజలను ఏకం చేసే ఏక తాటిపైకి తేచ్చే మహత్తత మాధ్యమం జాతీయ బాష హిందీ అని ఎబీసీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు కె.వెంకటేశ్వర రావు అన్నారు. ఏబీసీ హైస్కూల్‌లో శనివారం జాతీయ భాషా దినోత్సవం (హిందీ దివస్)ను కరస్పాండెంట్ టి.శ్రీనివాస రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ టి.శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ దాదాపు 3,372 పైగా భాషలను దేశ ప్రజలు మాట్లాడుతుండగా వాటిలో 24 అధికార బాషలను గుర్తించినప్పటికి జాతీయ భాషగా హిందీనే భావిస్తున్నామని అన్నారు. హిందీ పండిట్‌గా పనిచేస్తున్న చిన్నయ్య సేవలను కొనియాడారు. అనంతరం కేక్‌ను కట్ చేసి హిందీ పండితుడు చిన్నయ్యను విద్యార్థులు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. డైరెక్టర్ కె.కాలేషా బాబు, ఎన్ఏలు కొండల రావు, వెంకట



రావు, స్వరూప రాణి, చిరంజీవి, విక్రమ్ రెడ్డి, సుష్మిత, వలి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వర్గీకరణ వద్దు ఐక్యతే ముద్దు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరంలోని అంబేద్కర్ భవన్‌లో శనివారం నిర్వహించిన మాలల ఎంప్లాయిస్ యూనియన్ మాలల సమ్మేళనంలో కనిగిరి నియోజకవర్గ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సభ్యులు పాల్గొని సభకు సంఘీభావం తెలిపారు. మొదట ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం అంబేద్కర్ భవన్లో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిపిఎస్ నాయకులు చదరవాడ బాలగురవయ్య మాల ఐక్యవేదిక అధ్యక్షులు కలవకూరు శాంతరాజు కనిగిరి బార అసోసియేషన్



ఉపాధ్యక్షులు యర్రజాల బాల నారాయణ కనిగిరి నియోజకవర్గం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్షులు కొటికల బాలబాదుర్ల, పామూరు బాధ్యులు కోలనీడు బాల వెంకయ్య, కోలనీడు నరేష్, గాలంకి శ్రీనివాస్, శ్రీధర్ల రాము తదితరులు పాల్గొన్నారు.

## 18న మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**- గొట్టిపాటి లక్ష్మి**

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి ఆధ్వర్యంలో ఈనెల 18న మెగా జాబ్ మేళా నిర్వహించినున్నట్లు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. ఈ జాబ్ మేళాలో 32 కంపెనీలు పాల్గొననున్నాయని, వెయ్యి మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే ప్రయత్నం చేపట్టామని తెలియజేశారు. ఈనెల 18వ తేదీ దర్శిలోని పి.టి.ఎస్ కన్వెన్షన్ హాల్ నందు జాబ్ మేళా జరగనున్నట్లు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. టెన్త్, ఇంటర్, డిగ్రీ ఎంబీఏ, ఎంసీఏ, పీజీ, బీటెక్ తదితర కోర్సులు పూర్తయిన నిరుద్యోగ యువకులు రెస్యూమ్, సర్టిఫికెట్‌ల జిరాక్స్‌లు, ఆధార్ కార్డు, పాస్ ఫోటోలతో హాజరుకావాలన్నారు. దర్శి నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే నా లక్ష్యమని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలియజేశారు.



## వినాయక లడ్డును రూ.70,116లు పాడిన ఫిలిప్

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: స్థానిక ఎస్‌సి కాలనీలో వినాయక నవరాత్రులను భక్తులు భక్తి శ్రద్దల తో నిర్వహించారు. వినాయక విగ్రహం వద్ద శనివారం లడ్డు పాటను నిర్వాహకులు నిర్వహించారు. ముండ్లమూరు ఎస్.ఆర్ డి.జె సౌండ్స్ యజమాని గోపనబోయిన ఫిలిప్ రాజ్ 70,116 రూపాయలకు లడ్డు పాటను పాడి లడ్డును కైవసం చేసుకున్నారు. అనంతరం లడ్డును మేళా తాళాలు నడుమ ఫిలిప్ రాజు భక్తులకు పంచి పెట్టారు.

## అన్నపూర్ణ మృత దేహానికి లలిత్ సాగర్ నివాళి

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని మాధవరంలో టీడీపీ కార్యకర్త సోము శివారెడ్డి భార్య అన్నపూర్ణ (40) పాము కాటుతో మరణించారు. సమాచారం తెలుసుకున్న దర్శి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి భర్త లలిత్ సాగర్ గ్రామానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అన్నపూర్ణ మృత దేహానికి పూలమాలలు వేసినివాళులర్పించారు. ఆమె కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఆయన వెంట ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి, నాయకులు మూల సుబ్బారెడ్డి, సోము శ్రీనివాసులురెడ్డి, ఉన్నారు.



# కనిగిరి వైద్యశాల అభివృద్ధికి రూ.1.20 లక్షలు విరాళం

## ఎమ్మెల్యే ఉగ్రకు నగదు అందజేసిన దాతలు





కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధికి పలువురు దాతలు 1,20 లక్షల రూపాయలు విరాళాలు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి అందజేశారు. శనివారం స్థానిక అమరావతి గ్రౌండ్‌లో పామూరు మండలానికి చెందిన ఎమ్మెల్యే అభిమానులు 1 లక్ష రూపాయలు ,కనిగిరి పట్టణానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు బోయళ్ళ తిరుపతిరెడ్డి 20 వేలు రూపాయలు విరాళాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. పేదలకు ఉచితంగా వైద్యసేవలు అందించే ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధికి విరాళాలు అందజేయడం అభినందనీయమని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా దాతలను ఆయన అభినందించారు.

## ముఖ్యమంత్రి, మంత్రికి పాలాభిషేకం



మార్కాపురం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఎక్సైజ్ శాఖను ఏకీకరణ చేసినందులకు గాను, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఫోటోలకు మార్కాపురం ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్‌లో పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.



## చిన్నారిని ఆశీర్వదించిన ఎరిక్షన్ బాబు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల ఐటీడీపీ కోఆర్డినేటర్ స్వామి పవన్ కళ్యాణ్ కుమారుని బారసాల వేడుకలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బట్టు సుధాకర్ రెడ్డి, షేక్ మాబు, జనసేన అధ్యక్షులు కేతి వెంకట మురళి, వెచ్చ హరి గోపాల్, దొడ్డ శేషాద్రి, ఈదుర మల్లయ్య, సంటి కర్రేవుల రాజేంద్ర, ఎస్.కె మంజూరు, దేసు నాగేంద్రబాబు, ఎస్.కే.ఇస్మాయిల్, ఎస్.కే.బాషా, ఎస్.కే.రఫీ, పటాన్ ఖాన్, టీడీపీ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో తల్లి, బిడ్డ క్షేమం



దొనకొండ, మేజర్‌న్యూస్: పౌష్టికాహార మాసోత్సవాలను దొన కొండలోని బేతాళపురం అంగన్వాడి కేంద్రం నందు ఐసిడిఎస్ సూపర్వైజర్ సుభాషిని అధ్యక్షతన శనివారం నిర్వహించారు. సంద ర్భంగా మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో పోషకపదార్థాలతో లోగోను ప్రదర్శించి పోషక పదార్థాల ఆవశ్యకతను గర్భిణీలకు, బాలింతలకు వివరించారు. పౌష్టికాహారం తీసుకోవడం వలన సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని రోగనిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. గర్భిణీలకు, బాలింతలకు చిన్నారులకు పోషక విలువలతో కూడిన ఆహారం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఝాన్సీరాణి, మేరీ, ఆశా వర్కర్ నాగేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



## విజయవాడ వరద బాధితులకు ఆదర్శ విద్యాసంస్థలు లక్ష విరాళం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిని ఆదర్శ విద్యాసంస్థల అధినేత బుడతా తిమ్మయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విజయవాడ వరద బాధితులకు తన వంతు సహకారంగా ముఖ్యమంత్రి సహాయ నిధికి లక్ష రూపాయలను చెక్కు ద్వారా అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి, తిమ్మయ్యకు ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, బీసీ నాయకులు బైలడుగు బాలయ్య యాదవ్, బీజేపీ నాయకులు పిడతల రమేష్ రెడ్డి, దుత్తా బాలీశ్వరయ్య, బిల్లా రమేష్, ఎం.చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ నారిశెట్టి వీరమ్మ, పలువురు నాయకులు పాల్గొన్నారు.



## ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం

కనిగిరి, మేజర్ న్యూస్: స్థానిక అమరావతి గ్రౌండ్‌లో జననీ చారిటబుల్ ట్రస్ట్, శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్త సహకారంతో శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. గత నెల 21న జరిగిన కంటి వైద్య శిబిరంలో పాల్గొని కంటి ఆపరేషన్లు చేయించుకున్న వారికి శంకర కంటి ఆసుపత్రి వైద్యులు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు, చుక్కల మందులు పంపిణీ చేశారు. అలాగే కొత్తగా కంటి ఆపరేషన్లు అవసరమైన వారికి కూడా కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా 84 మంది ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. వీరందరినీ కంటి ఆపరేషన్ కొరకు ప్రత్యేక వాహనాల్లో సోమవారం అమరావతి గ్రౌండ్స్ నుంచి తరలివెళ్లనున్నారు. కంటి వైద్య శిబిరానికి హాజరైన వృద్ధులకు మధ్యాహ్నం భోజన వసతి ఏర్పాటు చేశారు. శంకర ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అబోలి, డాక్టర్ అరుణ్ కుమార్, ఐటీడీపి కో ఆర్డినేటర్లు షేక్ జంషేర్ అహ్మద్, రోశయ్య, రెహ్మాన్, వెంకటరెడ్డి, అశోక్, దొరసాని, పార్వతి, ధనలక్ష్మీ, తులసి, ఖాజా, సత్యం, హరీష్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.



## వరద బాధితులకు డ్రీమ్ ఒలంపియాడ్ స్కూల్ లక్ష విరాళం

### మంత్రి నారా లోకేష్‌కు నగదు చెక్కు అందచేత

కురిచేడు, మేజర్‌న్యూస్: వరద బాధితుల సహాయార్థం ఐదు లక్షల రూపాయలు చెక్కును సీఎం సహాయ నిధికి ఒంగోలు డ్రీమ్ ఒలంపియాడ్ స్కూల్ యాజమాన్యం బండ్లపల్లి శ్రీనివాస్, భార్య లక్ష్మి దంపతులు విద్యాశాఖ నారా లోకేష్‌ను కలిసి ఆయన సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముంపు ప్రాంత వరద బాధితులు అనే ఇబ్బందులు పడుతున్నారని తమ వంతు సహాయాన్ని అందించడం చాలా ఆనందంగా ఉందని వారన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మేము అందించిన సహాయార్థం గురించి మాట్లాడుతూ విద్యాసంస్థలు కూడా వరద బాధితులను ఆదుకోవడం కోసం ముందుకు రావడం చాలా ఆనందంగా ఉందని ఆపదలో ఉన్నప్పుడు తమ వంతు సహాయం అందించడం ప్రతి ఒక్కరి బాధ్యతని తెలిపారు.



## ఘనంగా గణనాథుడి నిమజ్జన ఉత్సవం

బల్లికురవ, మేజర్‌న్యూస్: వినాయక చవితి సందర్భంగా మండలం పరిధిలోని గుంటుపల్లి గ్రామం నందు మండల టిడిపి సీనియర్ నాయకులు మల్లినిడి గోవిందరావు ఆధ్వర్యంలో గ్రామ శివాలయంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహ నిమజ్జన కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన లడ్డు వేలం పాటలో గుంటుపల్లి గ్రామానికి చెందిన మాదాల వీరమ్మ కుమారులు సాంబశివరావు, రాజేంద్రలు 25వేల రూపాయలకి లడ్డు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ వీధుల్లో అంగరంగ వైభవంగా అత్యంత శోభాయమానంగా మండపాల్లో కొలువుదీరి 6 రోజుల పాటు పూజలందుకున్న గణనాథుడు గంగమ్మ తల్లి చెంతకు చేరడానికి శోభాయాత్రకు బయలుదేరి గ్రామ ప్రజలకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు జై గణేష్ నామ స్మరణతో గ్రామమంతా పులకించింది. నిమజ్జనం సందర్భంగా సీఐ వెంకట్రావు ఆధ్వర్యంలో బల్లికురవ ఎస్ఐ జీవి చౌదరి, పోలీసు సిబ్బంది ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా బందోబస్తు నిర్వహించారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన గొట్టిపాటి లక్ష్మి దంపతులు

దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని కలివెలపల్లి గ్రామంలో పార్టీ కార్యకర్త వివాహ మహోత్సవంలో పాల్గొని వధూవరులు సీయోను, శశికళలను దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డా.గొట్టిపాటి లక్ష్మీ, డా.కడియాల లలిత్‌సాగర్‌లు ఆశీర్వదించారు. వారితో పాటు దొనకొండ మండల టిడిపి అధ్యక్షులు నాగులపాటి శివకోటేశ్వర రావు, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు మోడీ వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, కోమతోటి సుబ్బయ్య, నారాయణరెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## కోవిలంపాడులో వాటర్ ప్లాంట్ ప్రారంభం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడు గ్రామంలో స్థానిక ముస్లిం కాలనీ సమీపంలో షేక్ సుభాని ఆధ్వర్యంలో తక్కువ ధరకు తాగునీటిని అందించడానికి ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంటును శనివారం షేక్ బుజ్జి(సర్పంచ్)మునగల వెంకట నారాయణరెడ్డి (మాజీ ఎంపిటిసి) గోను చంద్రశేఖరరెడ్డి స్థానికులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కోవిలంపాడు పంచాయతీ పరిధిలో ప్రజలకు తక్కువ ధరకు తాగునీటిని అందించడానికి శుద్ధిజల వాటర్ ప్లాంట్ ఏర్పాటుచేయడం అభినందనీయమని అదేవిధంగా నీటిని సక్రమంగా శుద్ధిచేసి పంపిణీ చేయాలని నిర్వాహకుడు షేక్ సుభానికి సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే కదిరిని కలిసిన బోయపాలెం యూత్

కనిగిరి, మేజర్‌న్యూస్: వినాయక చవితి వేడుకలలో భాగంగా కనిగిరి పట్టణంలోని బోయపాలెంకు చెందిన వాల్మీకి యూత్ శనివారం కనిగిరిలో మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విగ్రహ కమిటీ సభ్యులు,బోయపాలెం యూత్ కదిరి బాబురావుకు స్వామి వారి ప్రసాదాన్ని అందజేసి శేషవస్త్రంతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రక్షిత ఫార్మా కంపెనీ అధినేత చందన రామేశ్వర రావు, కదిరి రమణయ్య, మాజీ కౌన్సిలర్ షేక్ ఫయాజ్, ముత్యాల ప్రతాప్, నున్నా నారాయణ, సాయి తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా గణనాధునికి భక్తుల పూజలు

సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: వినాయకచవితి పండుగను పురస్కరించుకుని మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాలవద్ద నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులు గణేష్ విగ్రహాలకు వైభవంగా పూజలు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయా విగ్రహాల మండపాల వద్ద ఉభయదాతలచే అర్చకులు అభిషేకం వివిధ రకాల పూజలు నిర్వహించి అనంతరం స్వామివార్లకు నైవేద్యాలు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరిస్తున్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా విగ్రహాల ఉత్సవ కమిటీ ప్రతినిధులు భక్తులు పోటాపోటీగా అన్నదాన కార్యక్రమాలు అల్పాహార విందులు రకరకాల వంటకాలతో గణేష్ విగ్రహాలకు సమర్పించి భక్తులకు వితరణ చేస్తున్నారు. ఈ సందర్భంగా స్థానిక హైస్కూలుకు వెళ్లే రహదారి మార్గంలో ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహంవద్ద శుక్రవారం రాత్రి మహిళలు సాంప్రదాయంగా ఒకే రకమైన దుస్తులు ధరించి పూజల్లో పాల్గొని అన్నప్రసాదాలు వడ్డించడం విశేష ఆకర్షణగా నిలిచింది. ఈపూజా కార్యక్రమంలలో ఆయా విగ్రహాల వద్ద ఉభయదాతలు భక్తులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్‌కు లక్ష విరాళం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిని బీజేపీ నాయకులు ఆకుల నాగేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. గిద్దలూరు పట్టణంలో ప్రారంభించనున్న 'అన్న క్యాంటీన్' నిర్వహణకు తన వంతు సహకారంగా లక్ష రూపాయలు చెక్కు ద్వారా అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి బీజేపీ నాయకుడు నాగేష్‌ని అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బుడతా మధుసూదన్, బీజేపీ నాయకులు పిడతల రమేష్ రెడ్డి, రాచర్ల మండల అధ్యక్షులు కటికే యోగానంద్, మాజీ సర్పంచ్ నారిశెట్టి వీరమ్మ, బైలడుగు బాలయ్య, దుత్తా బాల ఈశ్వరయ్య, పలువురు బీజేపీ, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## రహదారులపై గోవులను వదిలేస్తే చర్యలు



అర్ధవీడు, మేజర్‌న్యూస్: పట్టణంలోని రహదారులపై గోవులను వదిలేస్తే చర్యలు తీసుకుంటామని ఎస్సై సుదర్శన్ యాదవ్ శనివారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. గోవుల యజమానులు వాటిని కట్టేసుకోవాలని సూచించారు. రహదారులపై వదిలేయడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. చీమలేటిపల్లె, కొత్తూరు వాహనదారులు జాగ్రత్తగా వెళ్లాలని ఎస్ఐ సుదర్శన్ తెలియజేశారు.



## జాతీయ లోక్ అదాలత్‌లో 49 కేసులు పరిష్కారం

కనిగిరి, మేజర్‌న్యూస్: జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 49 కేసులు పరిష్కారం అయినట్లు న్యాయమూర్తి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కె.భరత్ చంద్ర తెలిపారు. శనివారం కనిగిరి కోర్టు ఆవరణలో జడ్జి కె.భరత్ చంద్ర జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిమినల్ కేసులు 39, సివిల్ కేసులు 6, భరణం కేసులు 4 ఇరువర్గాల వారిని రాజీ కుదిర్చి పరిష్కరించినట్లు జడ్జి తెలిపారు. కక్షలు, కార్పణ్యాలకు వెళ్లకుండా రాజీ మార్గంలో వెళ్లి రాజ మార్గాన్ని అనుసరించాలని జడ్జి కె.భరత్ చంద్ర సూచించారు. చిన్న పొరపాటు క్షణికావేశం కారణంగా గొడవలు, మనస్పర్థలు పెట్టుకొని కేసులు దాకా వెళ్ళి కోర్టుల చుట్టూ తిరిగి సమయాన్ని వృథా చేసుకోవడమే కాకుండా, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాజీ మార్గమే రాజ మార్గం అని తెలియజేశారు.

## దేహాన్ని సైతం దేశానికి అప్పగించిన మహోన్నతమైన వ్యక్తి కామ్రేడ్ ఏచూరి సీతారాం

### సి.పి.ఎం మండల కార్యదర్శి రాజారామయ్య



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన త్రిపురాంతకం సిఐటియు, యుటిఎఫ్ మండల కార్యాలయం నందు కామ్రేడ్ ఏచూరి సీతారాంకి మంగళవారం నివాళి సంతాప సభ కార్యక్రమం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి.రఘురాం, మండల సిపిఎం కార్యదర్శి జి.రాజారామయ్య అధ్యక్షతన జరిగింది. ముందుగా ఏచూరి సీతారాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి సంతాప సభ కార్యక్రమం వచ్చిన సిపిఎం ప్రముఖులంతా ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బి.రఘురాం మాట్లాడుతూ మతోన్మాద విధానాలను వ్యతిరేకిస్తూ ప్రజల కోసం పార్లమెంటులో సమకాలీన జాతీయ అంతర్జాతీయ ప్రాంతీయ సమస్యలపై అంకితభావంతో తన గళాన్ని వినిపించారని నేడు ఆయన మన మధ్య భౌతికంగా లేకపోవడం ఎంతో బాధాకరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం కమిటీ సభ్యులు వై.లాబాను, ఆర్.నాగమల్లేశ్వరి, వై.పిచ్చయ్య, రాంబాబు, దమ్ము చెన్నకేశవులు, 108 యూనియన్ జిల్లా అధ్యక్షులు వెన్నా లింగారెడ్డి, సిపిఎం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం: ఆకుపాటి



పామూరు, మేజర్‌న్యూస్: గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని టిడిపి యువ నాయకులు పట్టణ రెండవ ప్రాదేశిక ఎంపీటీసీ సభ్యులు ఆకుపాటి వెంకటేష్, అంగన్వాడి సెక్టార్ సూపర్వైజర్ గోళ్ళ పద్మజ అన్నారు. పౌష్టికాహార మాసోత్సవ కార్యక్రమం శనివారం పట్టణంలోని అంకాలమ్మ వీధి ఎస్టీ కాలనీలోని అంగన్వాడి కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు తప్పనిసరిగా ఇద్దరికీ సరిపడా పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. తాజా ఆకుకూరలు, పండ్లు పాలతో పాటు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నీరుకట్టు రసూల్, అంగన్వాడి కార్యకర్తలు, సహాయకులు, బాలింతలు, గర్భవతులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు ఎయిడ్స్‌పై అవగాహన



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని టంగుటూరు గ్రామపంచాయతీ పరిధిలోని పారిశుద్ధ్య కార్మికులకు డ్యాపుఖ్య లీడ్ ఎన్జీవో, మదర్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మదర్ ల్యాండ్ సొసైటీ ప్రాజెక్టు మేనేజర్ ఆర్.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి రావడానికి గల కారణాలను వివరించి, ఎయిడ్స్ వ్యాధి రాకుండా ముందస్తుగా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలని విషయంపై కార్మికులకు వివరించారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత, వారిని చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజంలో కలిసిమెలిసి ఉండాలని తెలిపారు. అలాగే ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు ఎక్ట్ 2027 ఏఆర్‌టి మందులు, ఏపీ స్యాక్స్ యాప్ టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి కార్మికులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మదర్ ల్యాండ్ సొసైటీ సమస్త ప్రతినిధులు కె.నాగమణి, మద్దిరాల వెంకట్రావు, ఏ.సుభాషిణి, గ్రామపంచాయతీ శానిటరీ మేస్త్రి పి.వెంకటేశ్వర్లు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# వికలాంగుల కాలనీలో సమస్యలు

### - పట్టించుకోని అధికారులు



మార్టూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మార్టూరులోనే వికలాంగుల కాలనీలో గడచిన పదేళ్లలో కనీస వసతులకు నోచుకోలేదని ఎన్నో సార్లు అధికారులను సంప్రదించిన పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. సైడ్ కాలవలు, సిమెంట్ రోడ్లు, కరెంటు స్తంభాలు, ముళ్ళ చెట్లు వాటర్ పైప్ లైన్‌లు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. అంగవైకల్యంతో మాకు కాలనీలోకి వెళ్లాలంటే రాత్రి సమయంలో దొంగల భయం, విష జంతువుల భయం కనీసం వీధిలైట్లు కూడా లేకపోవడం వలన చిన్న పిల్లలు చాలా ఇబ్బందులు పడుతూ, అనారోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని వాపోయారు. వర్షాల కురుస్తున్న నేపథ్యంలో పారిశుద్ధ్య సమస్యలు అధికంగా ఉన్నాయన్నారు. ఏ ఒక్క నాయకుడు, అధికారి పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తంచేశారు. మూడు రహదారులు ఉన్న కాలనీలో మొదటి రోడ్డు నుంచి హైవేకి మార్గం ఉంటే ఆ మార్గం మూసుకుపోయి నడవటానికి ఇబ్బందిగా ఉందని అన్నారు. ఉన్నతాధికారులు ఈ కాలనీపై దృష్టి సారించి సమస్యలు వెంటనే పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పలపాటి అచ్యుత రామరాజు, షేక్ సైదాబీ, జి.సాయిబాబు, అంబేద్కర్, జంగా బాబు కోటేశ్వరరావు, సత్యానందం, గోనుగుంట్ల వెంకటసుబ్బారావు బాపట్ల జిల్లా పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షులు నలమాల తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## పొలం బడితో అధిక దిగుబడులు




పామూరు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రవేశపెట్టిన పొలం బడితో రైతులు మేలైన యాజమాన్య పద్ధతులు అవలంభించి అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ అధికారి కె.రాధ అన్నారు. పొలంబడి కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని దూబగుంట గ్రామంలో జీఏపి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఓ రాధా మాట్లాడుతూ కంది పంటలో ఎండు తెగులు నివారణకు ట్రైకోడెర్మి వెరిడి అనే జీవ సిలింద్ర కషాయాన్ని పశువుల ఎరువు ఉపయోగించి వాడుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.



## మోడీ జన్మదిన వేడుకలకు ఎమ్మెల్యే ముత్తుములకి ఆహ్వానం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు ఈ నెల 17 తేదీన గిద్దలూరు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జరగనున్న వేడుకలకు ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ, జిల్లా కార్య వర్గ సభ్యులు ముప్పూరీ శ్రీనివాసులు, రాష్ట్ర కిసాన్ మోర్చ కార్య వర్గ సభ్యులు పిడతల రమేష్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు, మారుతి ప్రసాద్, బీజేపీ నాయకులు చీదర్ల రమేష్ బాబు పాల్గొన్నారు.



## కెజిబివిలో హిందీ దివస్ వేడుకలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: హిందీబాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం స్థానిక కస్తూర్బా గాంధీ విద్యాలయంలో హిందీదివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సిబ్బంది, విద్యార్థినులచే ప్రిన్సిపాల్ షేక్ రేష్మా కేక్ కటింగ్ చేయించారు. అనంతరం విద్యార్థినులు విచిత్ర వేషధారణ ధరించి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ భారదేశంలో హిందీభాషను అధికారభాషగా ప్రకటించడానికి బిహారీ రాజేంద్రసింహా పలువురిని కలుపుకుని పట్టుదలతో కృషిచేశారని అందుకుగాను బిహారీరాజేంద్రసింహా పుట్టినరోజును భారతప్రభుత్వం హిందీదివస్ గా ప్రకటించినట్లు అన్నారు. అదేవిధంగా భారతదేశ భాషల్లో హిందీభాషకు అత్యంత ప్రాధాన్యత ఉన్నట్లు దేశంలోని అన్నిప్రాంతాల ప్రజలు హిందీభాషను అలవర్చుకున్నట్లు ప్రతివిద్యార్థిని హిందీ భాష పట్ల ప్రత్యేకదృష్టి పెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెజిబివి సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.



## మానసిక వికలాంగులకు 25 కేజీల రైస్, బ్రెడ్స్, పండ్లు పంపిణీ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: యువ ప్రగతి పథం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు పగిడి వేణు గోపాల్ తనయురాలు పగిడి మీనా జన్మదినోత్సవం శుభ సందర్భంగా గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని స్ఫూర్తి వెల్ఫేర్ మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాలకు 25 కేజీల రైస్ ప్యాకెట్, పండ్లు బ్రేడ్స్ పంపిణీ చేయటం జరిగినది. ఈ సందర్భంగా అధ్యక్షులు వేణుగోపాల్ మాట్లాడుతూ జన్మదినోత్సవ వేడుకలు హంగు ఆర్భాటాలకు వృథా ఖర్చుకూదూరంగా ఉండి ఎవరూ లేరని మదనపడుతున్న వారి నడుమ జన్మదిన వేడుకలు జరుపుకుని వారి కళ్ళల్లో ఆనందాన్ని వారి మోముల్లో చిరునవ్వులను చూసినప్పుడే మాకు నిజమైన జన్మదినోత్సవం అన్నారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి వెల్ఫేర్ మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ గోపాల్ రెడ్డి, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య



రాచర్ల, మేజర్‌న్యూస్: మండలంలోని కాల్వపల్లి బస్టాండ్ సమీపంలో డంపింగ్ యార్డ్ వద్ద ఎనుముల వెంకటేశ్వర్లు (40) అనే వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసు కున్నారు. అనారోగ్యంతో నంద్యాల వైద్యశాలలో చికిత్సలు చేయించుకుని ఇంటికి తిరిగి వస్తూ మనస్థాపానికి గురై ఉరివేసుకొని చేనిపోయినట్లు సమాచారం మృతునికి భార్య రంగమ్మ, ఇద్దరు కుమార్తెలు. వెంకటేశ్వర్లు మృతికి గల కారణాలు పోలీసులకు విచారణలో తేలవలసి ఉంది.

## ఎయిడ్స్ నిర్మూలనపై యువతకు అవగాహన

మార్టూరు, మేజర్‌న్యూస్: హెల్ప్ స్వచ్ఛంద సంస్థ టిఐ బాపట్ల జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ఐఇసి హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మూలనకు ఎనిమిది వారాల అవగాహన కార్యక్రమాల్లో భాగంగా శనివారం మార్టూరు రాయల్ జూనియర్ కాలేజీలో కండోమ్, సురక్షిత లైంగిక అలవాట్లపై విద్యార్థులకు హెల్ప్ టిఐ ప్రాజెక్టర్ బివి సాగర్ అధ్యక్షతన అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల కరస్పాండెంట్ వీరగంధం శ్రీనివాస్ మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మూలనకు యువత కృషి చేయాలని కొంతమంది యువత మాదకద్రవ్యాలకు బానిసలై విచ్చలవిడి శృంగారానికి పాల్పడు తున్నారని తద్వారా చిన్న వయసులోని యువత హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధికి గురవుతున్నారని అన్నారు. మార్టూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఐసిటిసి కౌన్సిలర్ శానం శ్రీనివాసరావు, హెల్ప్ టిఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులు పట్ల వివక్షత చూపించకూడదని వారి పట్ల ప్రేమ అభ్యత



కలిగి వాడు సకాలంలో మందులు వాడుకునే విధంగా చూడాలని అన్ని ప్రభుత్వాసుపత్రిలో ఎఆర్టి సెంటర్ ద్వారా ఉచిత వైద్య పరీక్షలు మందులు పంపిణీ కార్యక్రమం జరుగుతుందని, హెచ్ఐవి ఎయిడ్స్ బాధితుల కొరకు జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఏర్పాటుచేసిన టోల్ ఫ్రీ 1097పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రావి అంకమ్మ చౌదరి, మార్టూరు అవుట్ రిచ్ వర్కర్ కె.దుర్గ, పిఈలు రూతు, సల్మా, ప్రమీల, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గణనాధుని ఉత్సవాలు



టంగుటూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని పురం సెంటర్లో గ్రామ ఆర్యవైశ్య కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాధుని ఉత్సవాలు ఘనంగా జరుగుచున్నవి. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం పోలిన భారీ సెట్టింగ్‌లతో శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహంతో ప్రత్యేక అలంకరణ ఏర్పాటు చేసి శనివారం తెల్లవారుజామున సుప్రభాత సేవతో శ్రీ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజ కార్యక్రమం ప్రారంభమైంది. రాత్రికి శ్రీ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక అలంకరణ గావించి తిరుమల తిరుపతి దేవస్థానం వేద పండితులు శ్రీమాన్ పరంకుశం రఘు ప్రసాద్‌చే శ్రీ వెంకటేశ్వర స్వామికి కైంకర్యాలు, ఉదయాస్తమాన సేవలు అంగరంగ వైభవంగా కర్నూలు పండుగ జరిగినవి. ఈ కార్యక్రమంలో టంగుటూరు గ్రామముతో పాటు, మండలంలోని ఆర్యవైశ్యులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. శ్రీ గణనాధునితోపాటు, శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల కరుణ కటాక్షాలు తమ కుటుంబాలు మీద ఉండాలని మహిళలు గణనాధునికి, శ్రీ వెంకటేశ్వర స్వామి వార్లకు ప్రార్థించారు. గత ఐదు రోజులుగా ఆర్యవైశ్యులు నిర్వహిస్తున్న గణనాధుని ఉత్సవాల సందర్భంగా పురం సెంటర్లో భక్తులతో సందడి, సందడిగా పండుగ వాతావరణం నెలకొంది.

## ఘనంగా హిందీ దివస్ వేడుకలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్న దోర్నాల మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ హిందీ దివస్ వేడుకలను ఘనంగా ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల శీను భారతమాత చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ మన దేశంలో అత్యధికంగా హిందీ మాట్లాడే రాష్ట్రాలు ఉన్నాయి. ప్రపంచ భాషల్లో అత్యధికంగా మాట్లాడే భాషలను పరిశీలిస్తే హిందీ నాల్గవ స్థానంలో నిలిచింది. హిందీకి ముందు మొదటి స్థానంలో ఇంగ్లీష్ ఉండగా, రెండవ స్థానంలో స్పానిష్ మూడవ స్థానంలో మాండరిన్ భాషలు ఉన్నాయి. హిందీ దివాస్ రోజున విద్యార్థులకు ఆయా సంస్థల్లో పనిచేసే ఉద్యోగస్తులకు పలు పోటీలు నిర్వహిస్తారు. ఎస్సే రైటింగ్, పోస్టర్ మేకింగ్, క్విజ్, డిబేట్లు లాంటివి నిర్వహించి హిందీ భాష ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం హిందీ సబ్జెక్టులో అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థులకు ప్రైజులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మెరైన్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

### డి.ఎస్.పి బాలరాజు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని రామాయపట్నం మెరైన్ పోలీస్ స్టేషన్ ను విశాఖ పట్నం సౌత్ డిఎస్‌పి కె.బాలరాజు శనివారం పరిశీలించారు. స్టేషన్ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. రామాయపట్నం పల్లిపాలెంలో మత్స్యకారులతో సమావేశం నిర్వహించి సంఘ విద్రోహుల గురించి ఆయన వివరించారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా సముద్ర తీర ప్రాంతాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని కోస్టల్ సిబ్బందికి ఆదేశించారు. అనంతరం రామాయపట్నం లైట్ హౌస్‌ను పరిశీలించారు. ఆయన వెంట ఎస్ఐ మస్తాన్ షరీఫ్, ఏఎస్ఐ సిహెచ్ మురళి, సిబ్బంది పాల్గొన్నారు.

## కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలపాలి : మిరియం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలిపే ఏర్పాటు చేస్తామని ఎన్నికల సందర్భంగా ప్రకటించిన చంద్రబాబు నాయుడు వెంటనే చర్యలు చేపట్టాలని ఉమ్మడి ప్రకాశం జిల్లా యాదవ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు మిరియం శ్రీనివాసులు శనివారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజలు జిల్లా ఉన్నతాధికారులను కలవాలంటే ఒక్క రోజు పడుతుందని ఆరోజు ఆఫీసులో చేయవలసిన పని చేయలేక చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఆ రోజు పని కాకపోతే మరుసటి రోజు పోవాలంటే ఆర్థి కంగా చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. శాసనసభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ముఖ్యమంత్రితో మాట్లాడాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు. మరో రెండు నెలల్లో కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశంలో కలిపే విధంగా చర్యలు తీసుకోకపోతే నియోజకవర్గ స్థాయిలో ప్రజాఉద్యమం చేయవలసి వస్తుందని శ్రీనివాసులు తెలిపారు.

## సీతారాం ఏచూరికి ఘన నివాళి



దొనకొండ, మేజర్‌న్యూస్: సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి దొనకొండలో సిపిఎం నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి చిరుపల్లె అంజయ్య మాట్లాడుతూ ఏచూరి ఉన్నత కుటుంబంలో జన్మించిన కార్మిక సిద్ధాంతాల వైపు ఆకర్షితులైనారని తన తుది శ్వాస విడిచే వరకు నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి జీవించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ప్రజాస్వామ్యానికి కార్మిక ఉద్యమాలకు సీతారాం ఏచూరి మృతి తీరనిలోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యవర్గ సభ్యులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పెదరాజుపాలెంలో ఫాగింగ్

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని పెదరాజుపాలెం పంచాయతీ పరిధిలో దోమల నివారణకు పంచాయతీ సర్పంచ్ పందిళ్ళ నాగమణి అధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి సుధాకరరెడ్డి దోమలనివారణ మందు ఫాగింగ్ చేశారు. ఈ సందర్భంగా పంచాయతీలోని పెదరాజుపాలెం, తిమ్మరాజుపల్లె, ఎగువపల్లె మిగతా గ్రామాల్లో యంత్రం ద్వారా ఫాగింగ్ చేశారు. అనంతరం ఆయా గ్రామాలలో ప్రజలతో పంచాయతీ కార్యదర్శి సుధాకరరెడ్డి మాట్లాడుతూ ప్రజలు పచ్చదనం పరిశుభ్రతకు సహకరించాలనిన అదేవిధంగా గ్రామాల్లో రహదారుల వెంబడి మురుగునీరు నిల్వలు లేకుండా అదేవిధంగా గ్రామాలలో ప్రస్తుతం వర్షాకాలం సీజన్ కాబట్టి దోమలు విపరీతంగా వ్యాప్తిచెందుతాయని ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపి ఎంపిడిఓ, ఇఓపీఆర్డీ ఆదేశాల మేరకు పంచాయతీలో దోమల నివారణకు ఫాగింగ్ చేయిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.





## నిమజ్జనానికి తరలిన గణనాధులు

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: వినాయక చవితి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. గ్రామాల్లోని వీదుల్లో ఏర్పాటు చేసిన వినాయకుళ్ళు వారం రోజుల పాటు పూజలు నిర్వహించి శనివారం పెద్దగంజాం సముద్ర తీరానికి నిమజ్జనానికి తరలివెళ్ళాయి. మండలంలోని ఉప్పుగుండూరులో దక్షిణం బజారులో తెలుగు యువత ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకున్ని బాణాసంచా డబ్బులమొతతో అత్యంత వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు అదేవిదంగా తెలగ బజారులో తెలగసంఘం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకున్ని ఆ సంఘం ఆద్వర్యంలో వైవభంగా గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం చిన్నగంజాం మండలం పెద్దగంజాం సముద్ర తీరంలో కేరింతలతో నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు.

## రాష్టస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఆల్ఫా హైస్కూల్ రేణుకరెడ్డి




పొదిలి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ ప్రాస్పర్టీస్ అసోసియేషన్ వారు విజయ వాడ సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించిన రాష్టస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ కార్యక్రమంలో పొదిలి ఆల్ఫా హై స్కూల్‌లో మ్యాథ్స్ టీచర్ జక్కం రేణుకాని ఉత్తమ ఉపాధ్యాయినిగా సత్కరించారు. ఈ కార్యక్రమం రాష్టంలోని విద్యావేత్తలు కలిసి నిర్వహించారు. ఈ కార్ర్యమంలో ప్రభుత్వ పరీక్షా డైరెక్టర్ డి.దేవేందర్‌రెడ్డి, ఆంధ్ర కేసరి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.హరిబాబు, డీన్ ఫ్యాకల్టీ ఇన్ ఎడ్యుకేషన్ ఇన్ నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ స్వరూప, పెద్ద ఎత్తున ప్రొఫెసర్స్, ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.



# సిపిఐ నేత కామ్రేడ్ పివిఆర్ చౌదరి మృతి

**విద్యార్థి దశ నుండే ఉద్యమాలబాట**

**పివిఆర్ చౌదరి మృతికి పలువురు నివాళి**

**పొందూరులో ముగిసిన అంత్యక్రియలు**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి పివిఆర్‌చౌదరి(56) శనివారం ఉదయం మృతి చెందారు. చౌదరి తన స్వగ్రామం పొందూరు నుండి ఒంగోలుకి బస్సులో వస్తుండగా మాదిగ మధ్యమంలో గుండె పోటు వచ్చి మృతి చెందారు. దీంతో తన స్వగ్రామం పొందూరులో విషాద చాయలు అల్లుకున్నాయి. జిల్లాలోని పొందూరు గ్రామంలో చిట్టినేని కోటయ్య, సీతారామలకు జన్మించిన చౌదరి, నరసింహం పంతులు ఇంటికి దత్తు వెళ్లారు. తండ్రి వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న పివిఆర్ చౌదరి చిన్నతనం నుండి సిపిఐ ఉద్యమాల పట్ల ఆకర్షితులయ్యారు. చౌదరి విద్యాభ్యాసం అంత కొత్తపట్నం, ఒంగోలులోనే సాగింది. బిఏ బిఈడి చదివిన పివిఆర్ చౌదరి ఏఐఎస్ఎఫ్‌లో ఒంగోలు నగర నాయకులుగా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా పని చేశారు. ఆ తర్వాత కాలంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా కూడా పని చేశారు. అయితే చౌదరి ప్రధానంగా ఏఐటీ యూసీలో కీలక పాత్ర పోషించారు. కామ్రేడ్ గంగిశెట్టి కోటయ్య తర్వాత ఒంగోలులో కార్మిక రంగానికి బాగా చేరువైన నాయకుడిగా పివిఆర్ చౌదరికి మంచి పేరు ఉంది. కొత్త యూని యన్‌లో ఏర్పాట్లు కీలక పాత్ర పోషించారు. చౌదరికి భార్యతో పాటుగా ఇద్దరు కుమార్తెలు, పెద్ద కుమార్తెకు వివాహం చేయగా, రెండవ కుమార్తెకు ఈనెల 11వ తేదీన నిశ్చితార్థం జరి గింది. చౌదరి ఆర్టిసి బస్సులో మృతి గుర్తించిన అనంతరం ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్ నుండి ఆయన మృతి దేహాన్ని సందర్శనార్థం మల్లయ్య లింగం భవన్ సిపిఐ కార్యాలయం వద్ద ఉంచారు. ఆయనకు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అఖిల భారత కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రకాశం జిల్లా ఇన్చార్జి గుజ్జుల ఈశ్వరయ్య, సిపిఐ రాష్ట్ర నాయకులు ప్రజానాట్యమండలి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు, అన్న ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు రావులపల్లి రవీంద్ర నాథ్, జి.ఓబులేష్, రాష్ట్రసహాయ కార్యదర్శి వెంకట సుబ్బయ్య, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్, డిహెచ్పి పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవాది సుబ్బారావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, సిపిఎం జిల్లా కార్యదర్శి హనీఫ్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు వెంకటేశ్వర్లు, సిపిఐ ఎంఎల్ పార్టీ జిల్లా కార్యదర్శి స్వామి, లలిత కుమారి, సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి బీమవరపు సుబ్బారావు, అభ్యుదయ రచయితల సంఘం నాయకురాలు టి. అరుణ, జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుండు రంగారావు ఆచార్య రంగాకిస్తాన్ సభ కార్యదర్శి చుంచు శేషయ్య, ప్రముఖ న్యాయ వాది కరవాది రాఘవరావు, ముఠా సంఘం నాయకులు సుమన్‌నాయుడు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా నాయ కులు చీకటి శ్రీనివాసరావు, కాలం సుబ్బారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంక ణాల ఆంజనేయులు, అధ్యక్షులు షేక్ మాబు, సిపిఐఎంఎల్ రాష్ట్ర నాయకురాలు లలిత కుమారి, రాష్ట్ర నాయకులు పద్మ, ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి విజయ, పిడిఎస్యు రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్, సిపిఐ నాయకులు ఉప్పు టూరు ప్రకాశరావు, ఎస్‌డి మౌలాలి, డిహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి మోహన్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు. అనంతరం చౌదరి స్వగ్రామ మైన టంగుటూరు మండలం పొందూరులో సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించారు.

# నేరాల నియంత్రణకే పోలీసులు పల్లెనిద్ర



బాపట్ల మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు శుక్రవారం రాత్రి జిల్లా పోలీస్ అధికారులు పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీస్ అధికారులు వారి పరిధిలోని గ్రామాలలో రాత్రి బస చేసి గ్రామంలోని ప్రజలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి గ్రామంలోని సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నేరాలు గురించి, సైబర్ నేరాలు జరుగుతున్న విధానం గురించి, వాటి బారిన పడకుండా ప్రజలు ఏ విధంగా అప్రమత్తంగా వ్యవహరించాలో అవగాహన కల్పించారు. ఎస్పీ ఆదేశాలతో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ కర్లపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని సమ్మెట్ట వారి పాలెం గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించినారు. గ్రామస్తులతో సమావేశమై స్థానికంగా ఉన్న సమస్యల గురించి, అసాంఘిక కార్యకలాపాల గురించిన సమాచారం అడిగి తెలుసుకున్నారు.

ప్రస్తుత సమాజంలో సైబర్ నేరగాళ్లు ప్రజలను ఏ విధంగా మోసం చేస్తూ నేరాలకు పాల్పడుతున్నారు.వారి బారిన పడకుండా ఏ విధంగా అప్రమత్తతగా ఉండాలి అనే విషయాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. వినాయక విగ్రహాల నిమర్జనం కార్యక్రమంలో భాగంగా నిర్వహించే ఊరేగింపు లలో, నిమర్జనం చేసే సమయంలో తప్పనిసరిగా పోలీస్ శాఖ సూచనలు పాటించాలన్నారు. అడిషనల్ ఎస్పీ తో పాటు బాపట్ల రూరల్ సీఐ హరికృష్ణ, కర్లపాలెం ఎస్సై రవీంద్ర పాల్గొన్నారు. బాపట్ల డిఎస్పి జి.రామాంజనేయులు పర్చూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని నూతలపాడు గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. మార్టూరు సిఐ శ్రీనివాసరావు, పర్చూరు ఎస్సై మాల్యాద్రిలు పాల్గొన్నారు.

## వరద బాధితులకు రూ.50వేలు విరాళం



ఒంగోలు, మేజర్‌న్యూస్: విజయవాడ వరద బాధితులకు రావిపాటి హనుమంతరావు రూ 50 వేలు విరాళం అందజేశారు. ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి నగదు చెక్కును అందించారు. ఈ సందర్భంగా హనుమంతరావును దామచర్ల అభినందించారు. ఆపదలో ఉన్న వ్యక్తులను ఆదుకునేందుకు ప్రతీ ఒక్కరూ ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు.

## భవ్యశ్రీ పుష్పాలంకరణ వేడుకలో సూర్య కుటుంబం

ఒంగోలు, మేజర్‌న్యూస్: సూర్య ప్రకాశం, బాపట్ల స్టాఫ్ రిపోర్టర్ మదమంచి శ్రీధర్ కుమార్తె భవ్య శ్రీ పుష్పాలంకరణ మహొత్సవ శనివారం అత్యంత వైభవంగా జరిగింది. స్వగృహం నగరంలోని గోపాల్ నగర్‌లో జరిగిన ఈవేడుకలో సూర్యస్టేట్ బ్యూరో, ప్రకాశం బ్రాంచ్‌మేనేజర్ గొట్టిపాటి నాగేశ్వరరావుతో కలిసి సూర్య కుటుంబ సభ్యులు హాజరైయ్యారు. చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సూర్య రిపోర్టర్లు దశరథ్, బడే, సురేష్, కోటి, అశోక్, రమేష్, హర్ష, బాబు, నరసింహారావు, పంతులతో పాటు బాపట్ల రిపోర్టులు పలువురు పాల్గొన్నారు.




## శ్రీగిరిలో భక్తిశ్రద్ధలతో శ్రవణా నక్షత్ర పూజలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీవేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం సాయంత్రం శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని శ్రీవారి ఆస్థానం కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో కొలువు తీరిన ఉత్సవమూర్తులకు భక్తులు భక్త్యంజలులు సమర్పించారు. ఆలయ అర్చకులు వేద పండితులు శ్రీవారికి ప్రత్యేకపూజలు అభిషేకాలు నిర్వహించారు. నాద నీరాజనం, చతుర్వేద పారాయణ, విష్ణు సహస్ర నామ పారాయణ జరిగాయి. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, కార్య నిర్వహణ ధర్మకర్త సివి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వేంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మీకుమారి తదితరులు పర్యవేక్షించారు. భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. కాగా ఈ నెల 22వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు శ్రీవారికి సువర్ణ అష్టదళ పద్మ పాదార్చన



కార్యక్రమం జరుగుతుందని పాల్గొనదలచిన భక్తులు శ్రీగిరి దేవస్థాన కార్యాలయంలో సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని శ్రీగిరి ఆలయ నిర్వాహకులు కోరారు.

# కామ్రేడ్ సీతారాం ఏచూరికి నివాళి

కంభం, మేజర్‌న్యూస్: పట్టణంలోని వెంకటేశ్వర సినిమాహాలు సెంటరులోని భవననిర్మాణ కార్మిక సంఘం కమిటీ ఆఫీసులో కామ్రేడ్ సీతారాం ఏచూరి (సిపీయం జాతీయ ప్రధానకార్యదర్శి)కి కంభం మండల భవననిర్మాణ కార్మిక సంఘం, సిఐటియు నాయకులు నివాళులు అర్పించారు. భవననిర్మాణ కార్మిక సంఘం కంభం మండల అధ్యక్షులు రోశయ్య, సిఐటియు కంభం మండల కన్వీనర్ అన్వర్ మాట్లాడుతూ సీతారాం ఏచూరి మరణం కార్మిక లోకానికి తీరని లోటు అని కార్మికుల కోసం అయన చేసిన పోరాటాలు విజయాలు మా అందరికి స్ఫూర్తిని ఇస్తాయని ఎంతో గొప్ప మేధావి అని అయన సేవలు ఎప్పటికి మరచిపోలేము అని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి జర్మియా, కమిటీ సభ్యులు, భవననిర్మాణ కార్మికులు, పలక, రిక్షా కార్మికులు పాల్గొన్నారు.






## గంజాయి తరలింపు ముఠా అరెస్టు

కొండేపి, మేజర్ న్యూస్ : నియోజకవర్గ కేంద్రం అయినటు వంటి కొండేపిలో శనివారం జాళ్ళపాలెం రోడ్డులో గంజాయి తరలిస్తున్న ముఠాను జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు స్దానిక సిఐ జి సోమశేఖర్ యస్ఐ యం కృష్ణ బాలాజీ తమసిబ్బందితో కలిసి చాకచక్యంగా పదమూడుమందిని పట్టుకున్నట్లు తెలియజేశారు. వారి వద్దనుండి 21 కేజి గంజాయి 20 కట్టలు అల్యూమినియం తీగను స్వాదీనపరచుకున్నట్లు తెలియజేశారు ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ వీరు గతంలో ట్రాన్స్ఫార్మర్లు మోటార్ సైకిళ్లు విద్యుత్ మోటర్లు దొంగతనం చేసి వాటిని అమ్మి వచ్చిన డబ్బుతో జల్సాలు చేస్తూ ఉండేవారని తెలియజేశారు. అందులో భాగంగా వీరు శనివారం నాడు కనిగిరి నుండి కొండేపి మీదగా ఒంగోలులో గంజాయి అమ్ముకోవడానికి అశోక్ లైలాండ్ వాహనంలో వెళుతుండగా గా సమాచారం అందడంతో వీరిని కొండేపి లో పట్టుకున్నట్లు తెలియజేశారు వారి వద్ద ఉన్నటువంటి వాహనంతో పాటు 13 మందిని అదుపులోనికి తీసుకున్నట్లు తెలియజేశారు. పై తెలిపిన ముద్దాయిలతో పాటు మరో ఏడుగురు పోలీసులను చూసి పారిపోయినట్లు తెలియజేశారు. వారిని త్వరలో పట్టుకొని అరెస్టు చేసి జైలుకు పంపిస్తామన్నరు మీరు వెంట కె కోటేశ్వరరావు జి సుధాకర్ ఎస్ శంకర్రావు బి రమేష్ భూలక్ష్మి ఎం శ్రీలక్ష్మి ఎం రవి బి అనిల్ బాబు చెంచు కృష్ణ ఎస్.కె జానీ భాష తదితరులు ఉన్నారు



## పారిశుద్ధ్యం మెరుగుకు చొరవ చూపాలి

### - మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీలో పారిశుధ్యం మెరుగుకు సిబ్బంది చొరవ చూపాలని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. శనివారం కనిగిరి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ మరియు మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ కనిగిరి మున్సిపాలిటీని క్లీన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దటమే ముఖ్య ఉద్దేశ్యమన్నారు. పట్టణాన్ని సుందరీకరణ చేయాలంటే ముందు పారిశుద్ధ్య సమస్యలు పరిష్కారం కావాలన్నారు. పారిశుద్ధ్య వ్యవస్థ మెరుగుపడితే సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం తక్కువగా ఉంటుందన్నారు. మున్సిపల్ కమిషనర్ డేనియల్ జోసఫ్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు విధుల్లో ఉన్నప్పుడు సురక్షిత ప్రమాణాలు పాటించాలన్నారు. తమ ఆరోగ్య భద్రత కోసం బూట్లు గ్లౌసులు తదిత రక్షణ వస్తువులను వాడాలన్నారు .ప్రధానంగా పురపాలక పరిశు భ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నిర్దేశిత ప్రాంతాల్లో విధులు ఖచ్చితంగా నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ కోటేశ్వరావు, శానిటరీ ఇన్చార్జి ఇన్స్పెక్టర్ చెన్నకేశవులు, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ కోటా రామిరెడ్డి మృతి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల సీనియర్ నాయకులు కోటా రామిరెడ్డి అనారోగ్య కారణాల వలన అకస్మాత్తుగా మృతి చెందారు. ఆయన గత 40 ఏళ్లుగా రాజకీయ జీవితం గడిపి వివిధ హెూదాల్లో పని చేసి ప్రజలకు సేవలు అందించారు. కాంగ్రెస్ పార్టీలో మూడు దఫాలా తాళ్లూరు మండల పార్టీ అధ్యక్షుడిగా, తాళ్లూరు మండల వైస్ ఎంపీపీగా, ఎంపీపీగా మండల ప్రజలతో పాటు నియోజకవర్గ స్థాయిలో ప్రజలకు ఎన్నో సేవలందించారు. దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి కుటుంబంతో ఎంతో సన్నిహితంగా ఉండేవారు. కోటా రామిరెడ్డి మృతి పట్ల ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, జడ్పీ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మలు సంతాపం తెలియజేశారు. ఆయన మృతి పట్ల మాజీ ఎంపీపీ పోశం మధుసూదన్ రెడ్డి, గోళ్ళపాటి మోషే తదితరులు సంతాపం తెలియజేశారు.

## కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య



కనిగిరి, మేజర్‌న్యూస్: కుటుంబ కలహాలతో వివాహిత బండారు అనూష (25)ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శనివారం వాగుపల్లి గ్రామంలో జరిగింది. ఎస్సై టి.త్యాగరాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కనిగిరి మండలం వాగుపల్లి గ్రామానికి చెందిన అనూషను పీసీపల్లి మండలం ముద్దపాడు గ్రామానికి చెందిన బండారు శ్రీనివాసులకు ఇచ్చి వివాహం చేశారు. భార్య భర్తల మధ్య మనస్పర్ధలతో రెండు వారాల క్రితం అనూష పుట్టింటికి వచ్చింది. కుటుంబ కలహాలతో మనస్థాపానికి గురై మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని మరణించినట్లు మృతురాలు తల్లి ఫిర్యాదు మేరకు కనిగిరి ఎస్సై టి.త్యాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలికి భర్త ఇద్దరు పిల్లలు ఉన్నారు.



## జాగర్లమూడివారిపాలెం ఫ్లై ఓవర్ పై ప్రమాదం

### - లారీలో ఇరుక్కుపోయిన డ్రైవర్

పంగులూరు, మేజర్ న్యూస్: ఎదురుగా వెళుతున్న లారీ వేగం తగ్గిపోగా, వెనుక వేగంగా వస్తున్న మరో లారీ ఢీకొన్న ప్రమాదంలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన శనివారం తెల్లవారు జాము ఐదు గంటల సమయంలో మండలంలోని జాగర్లమూడి వారి పాలెం గ్రామంలో జాతీయ రహదారి ఫ్లైఓవర్ పై జరిగింది. కర్ణాటక నుండి ఒరిస్సాకు టమాటో లోడుతో వెళుతున్న ఏపీ 16 టీఎస్ 16 69 నంబర్ గల లారీ జాగర్లమూడి వారి పాలెం ఫ్లైఓవర్ మీదకు వచ్చే సమయంలో ముందుగా ఒక లారీ వెళ్తుంది. ఫ్లై ఓవర్ పైకి వచ్చేసరికి ముందు వెళ్తున్న లారీ వేగం తగ్గిపోవడంతో వెనకనే వేగంగా వస్తున్న టమోటో లోడు లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో టమోటా లోడు లారీ ముందు భాగం నుజ్జు నుజ్జు అయ్యింది. ఈ లారీని నడుపుతున్న హరీష్ లారీలో ఇరుక్కుపోయాడు. అతనికి రక్త గాయాలయ్యాయి. వెంటనే హైవే అంబులెన్స్ సిబ్బంది లారీలో ఇరుక్కుపోయిన హరీష్ ను క్రేన్ సహాయక తీసి, అతనిని అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.




## వరద బాధితులకు దుప్పట్లు పంపిణీ

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని బులియన్ మర్చంట్ అసోషియేషన్ ఆధ్వర్యంలోని విజయవాడ వరద బాధితులకు దుప్పట్లు అందజేశారు. రూ.2 లక్షల విలువచేసే 2 వేల దుప్పట్లను మార్కాపురం నియోజకవర్గ టీడీపీ పోల్ మేనేజ్మెంట్ ఇన్చార్జి కందుల రామిరెడ్డి, వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి వక్కలగడ్డ మల్లిఖార్జున్‌కు దుప్పట్లు అందజేశారు. వీటిని సింగ్ నగర్, వాంబే కాలనీలో బాధితులకు అందజేయనున్నట్లు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని నేతలు అన్నారు.



## పివిఆర్ చౌదరి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు

దర్శి, మేజర్‌న్యూస్: పివిఆర్ చౌదరి మరణం కమ్యూనిస్టు పార్టీకి, ఉద్యమానికి తీరని లోటుని సిపిఐ దర్శి నియోజకవర్గ కార్యదర్శి ఎం.రమేష్ బాబు అన్నారు. ఏఐఎస్ఎఫ్ నాయకునిగా, జిల్లా అధ్యక్షుడిగా కార్మిక ఉద్యమాన్ని నడిపిన చౌదరి ఇక లేరని వార్త కార్మిక వర్గానికి తీరనిలోటు సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శిగా పనిచేస్తూ విజయవాడ వరద బాధితులకు బియ్యం పంపిణీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని మరణించడం బాధాకరమని అన్నారు. శనివారం ఒంగోలు సిపిఐ కార్యాలయంలో పివిఆర్ చౌదరి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు. నివాళులర్పించిన వారిలో ఎఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హనుమంతరావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆ కరుణానిధి, బికేఎమ్‌యు నాయకులు జూపల్లి కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## ద్విచక్ర వాహనం, ఆటో ఢీ

### - ఇరువురికి గాయలు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన ముండ్లమూరు బస్టాండ్ సెంటర్లో ఆటో ద్విచక్ర వాహనం ఢీకొన్నాయి. ఈ సంఘటనలో ముండ్లమూరు గ్రామానికి చెందిన పోకూరి అజయ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఆటోలోని వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. తీవ్ర గాయాలైన పి.అజయ్‌ను అద్దంకి ఆసుపత్రికి 108 వాహనంలో తరలించారు. స్వల్పగాయలు వ్యక్తిని ముండ్లమూరు ఆస్పత్రిలో చికిత్స చేశారు.



## వరద బాధితులకు కొండ మంజులూరు కాలనీవాసుల బాసట

పంగులూరు, మేజర్‌న్యూస్: విజయవాడ వరద బాధితుల కు మండలంలోని కొండ మంజులూరు గ్రామ దళిత కాలనీవాసులు బాసటగా నిలిచారు. తమ కష్టంలో కొంత తీసి వరద బాధితులకు అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు శుక్రవారం, శనివారాల్లో దళిత కాలనీలో మొత్తం లక్ష రూపాయలు వసూలు చేశారు. దుప్పట్లు, టవల్స్, చీరలు కొనుగోలు చేశారు. ప్రతి కుటుంబానికి రెండు దుప్పట్లు, రెండు టవల్స్, ఒక చీర చొప్పున ప్యాకింగ్ చేసి, శనివారం విజయవాడలోని సింగ్ నగర్, ప్రకాష్ నగర్, పాయకాపురం, సుందరయ్య నగర్ లో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన యువకులను కొండ మంజులూరు కాలనీవాసులు అభినందిస్తున్నారు.

## జెసిబి ఆటో ఢీకొని మహిళ మృతి



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని లింగంగుంట గ్రామ సమీపంలో జెసిబి ఆటో ఢీకొని పెద్దకొత్తపల్లి గ్రామానికి చెందిన మందా నాగమ్మ మృతి చెందింది. పోలీసులు కథనం ప్రకారం ఒంగోలు నుంచి ప్రయాణికులతో ఆటో లింగంగుంటకు వస్తున్నారు ఆ సమయంలో లింగంగుంట గ్రామ ఎస్సీకాలనీ నుంచి బయటకు వస్తున్న జెసిబి ఆటో ఎడమవైపు ఢీకొట్టడంతో ఆటోలో ఉన్న ప్రయాణికుల కొందరికి స్వల్ప గాయాలు అయ్యాయి.

వారిలో తీవ్రంగా గాయపడిన నాగమ్మ ను మెరుగైన చికిత్స కోసం కిమ్స్ హాస్పిటల్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. ఎస్సై. శివరామయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఇసుక అక్రమ రవాణా టిప్పర్ పట్టివేత




మద్దిపాడు, మేజర్‌న్యూస్: అక్ర మంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ను శుక్రవారం అర్ధరాత్రి సమయంలో మండల పరిధిలోని వెల్లంపల్లి సమీ పంలో జాతీయ రహదారిపై మైనింగ్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. మద్దిపాడు ఎస్ఐ శివ రామయ్య తెలిపిన వివరాల మేరకు ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారన్న సమాచారం మేరకు ప్రకాశం జిల్లా మైనింగ్ అధికారులు శుక్రవారం అర్ధరాత్రి తనిఖీలు నిర్వహించి ఎటువంటి బిల్లులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న టిప్పర్ని నిర్ధారించుకుని టిప్పర్ను స్విచ్ ఆన్ చేసి పోలీస్ స్టేషన్ తరలించారు.



# దళితుల భవిష్యత్తు మోడీకి తాకట్టు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : దళిత జాతిని విచ్ఛిన్నం చేసి విభజించు పాలించు సూత్రమే ఎస్సీ ఎస్టీ వర్గీకరణ తీర్పు అని జైభీమ్ పార్టీరాష్ట్ర అధ్యక్షులు జడ శ్రావణ్‌కుమార్ అన్నారు. ఒంగోలులో మాల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శనివారం హాలో మాల-చలో ఒంగోల్ నినాదంతో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక సభను నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ భవన్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జడ శ్రవణ్ కుమార్‌తో పాటు మాల మహాసభ అధ్యక్షులు మల్లెల వెంకటరావు, ఎస్సీ కమిషన్ మాజీ చైర్మన్ విక్టర్ ప్రసాద్, మాల మహానాడు మహిళ జాతీయ అధ్యక్షురాలు మంచ నాగ మల్లేశ్వరి, దళిత నాయకులు నీలం నాగేంద్ర రావు, చప్పిడి వెంగళరావు ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని పలువురు దళిత నాయకులు పాల్గొన్నారు. తొలుత అంబేద్కర్ భవన్ నుండి హెచ్‌సిఎం వరకు నగరంలో భారీ ర్యాలీని నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, కాన్షిరాం, దామోదర సంజీవయ్య విగ్రహాలకు దండలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్‌భవన్లో సభ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి మాల ఉద్యోగుల సంఘం ఫారం సభ్యులు గోపీనాథ్ అధ్యక్షత వహించారు. సభా కార్యక్రమంలో భాగంగా తొలుత డాక్టర్ బి.ఆర్, పివిరావు చిత్రపటాలకు దండలు వేసి నివాళులర్పించారు. తదుపరి దళిత ఉద్యమాలలో అమరులైన వీరులకు అంజలి ఘటించారు. అనంతరం జడ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పుపై ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోకుండా నిలువారించలని ఆ దిశగా ఉద్యమం చెయ్యాలని ఆయన పిలుపునిచ్చారు. యావత్తు రిజర్వేషన్ సిస్టమ్ ను మోడీకి తాకట్టు పెట్టిన వ్యక్తి మంద కృష్ణమాదిగ అని శ్రవణ్ కుమార్ ఆరోపించారు. ఐక్యంగా ఉన్న 25 శాతం మంది మధ్య చిచ్చు పెట్టి తన రాజకీయ లబ్ధి పొందేందుకు, రాజ్యాధికారం ఆయా వర్గాలకి అధికారాన్ని దూరం చేసే కుట్ర ను సుప్రీం కోర్టు తీర్పు ద్వారా అమలు చేసేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కుట్రలో మంద కృష్ణ మాదిగ పావుగా మరి చరిత్ర హీనుడిగా మిగిలిపోయాడని అగ్రహారం వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టు తీర్పు పై ఈ రాజకీయ పార్టీ తో నేతతో అయిన చర్చకు సిద్ధం అని అన్నారు. ఒంగోలులో మాల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన భారీ సదస్సుకు ఆయన విచ్చేసి ప్రసంగించారు. సుప్రీంకోర్టు తీర్పుకు సంబంధించిన ప్రతులలోని ముఖ్యమైన అంశాలను ప్రస్తావించారు. ఇదిపూర్తిగా రాజ్యాంగ వ్యతిరేకమైన తీర్పు అని తేల్చి చెప్పారు. అనంతరం మరో ముఖ్యఅతిథి మల్లెల వెంకట్రావు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్, బీజేపీ న్యాయ వ్యవస్థ కుట్రలో భాగంగానే ఎస్సీ వర్గీకరణ సుప్రీం కోర్టు తీర్పు వచ్చిందన్నారు. వర్గీకరణ తీర్పు చాటున క్రిమి లేయర్ కుట్ర జరుగుతోందని, దీని వల్ల సమస్త ఎస్సీ ఎస్టీ అస్పృశ్య కులాలకి ముప్పు పొంచి ఉందని దళిత జాతి గుర్తించాలన్నారు. మంద కృష్ణ మాదిగ బానిస మనస్తత్వం కలిగిన వ్యక్తి అని, దీని కారణంగా సమస్త కులాలు నష్ట పోతాయని, అంబేడ్కర్ వారసులుగా రాజ్యాంగ పరిరిక్షన కోసం పోరాడతామని, మనువాధుల కుట్రలను ఎదుర్కోవడం మాలలు ముందు వుండి పోరాడాలని ఆయన పిలుపనిచ్చారు. తదుపరి ఎస్సీ కమిషన్ మాజీ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ వర్గీకరణ తో మేలు అని మాదిగ సోదరులు సంబరం పడి పోతే కాదని, క్రీమిలేయర్ వల్ల ఇంకా మరో ప్రమాదం పొంచి ఉందన్నారు. ప్రశ్నించే, ఉద్యమించే మాలలు అంటే అందరికీ అక్కసు అని ఆయన అన్నారు. మాల మహిళ సంఘం జాతీయ అధ్యక్షురాలు మంచ రాజేశ్వరి మాట్లాడుతూ ఒంగోలు సభ మొత్తం రాష్ట్రానికి ఆదర్శంగా జరిగింది అని, ఈ స్ఫూర్తితో అందరూ రాజ్యాంగ పరిరక్షణ కోసం, క్రిమిలేయర్‌కు వ్యతిరేకంగా ఉద్యమించాలని ఆమె పిలుపనిచ్చారు.

ఈ కార్యక్రమంలో యారమాల జనార్ధన్, ఉద్యోగ సంఘాల నాయ కులు థామస్, అశోక్, మాల్యాద్రి, అడ్వకేట్ బాబురావు, డా జీవన్, తదితరులు పాల్గొన్నారు.

APPSC, TGPSC
పోటీపరీక్షల ప్రత్యేకం

# ఇంతకీ ఉద్యోగం వస్తుందా..? రాదా..? చదవాలా?వద్దా..?

**మనిషికి ఇరవై సంవత్సరాలు వచ్చేటప్పటికి బాధించేది వయసుకాదు, దానికి మించి ఉపాధి వెదుక్కోవడం. ఈ వెదుక్కొనే దశలో ప్రతివారి దృష్టిలో చులకన కావడం, ప్రాణాన్ని చిక్కబట్టుకొని భయం భయంగా బతకడం. కానీ నేడు రకరకాల రంగాల్లో గొప్ప ఘనతను సాధించిన వారెవరైనా లేదా ఒక గొప్ప గవర్నమెంట్ జాబ్‌ను సాధించిన ఆఫీసర్ అయినా తన ఇరవై ఏళ్ళ వయసులో ఇలాంటి హాహాకారాలు అనుభవించి, ఆ దశను దాటి వచ్చిన వారే.**

యువతగా ఉన్నపుడు చాలా త్వరగా జీవితంలో సెటిల్ అయితే ఒకరకంగా అదృష్టమే అని చెప్పాలి. ఇలాంటి అవకాశం చాలా కొద్దిమంది యువతకే వస్తుంది. అలా వచ్చిన వారు ఒక వందమంది అనుకుంటే అందులో ఎనిమిది మంది కష్టం చేసి జాబ్ సాధిస్తే ఓ ఇద్దరు మాత్రం అదృష్టం కొద్దీ ఉద్యోగస్తులవుతారు. మిగిలిన తొంభైమంది అనేక రకాల బాధలు అనుభవించి, ఒకటికి రెండుసార్లు పరీక్షలు రాసీ రాసీ, వీరిలో అందరూ కాదు, కొందరు వారు చేసే ప్రయత్నాలు బట్టి జాబులు సాధించి తీరుతారు. జీవితంలో సెటిల్ అవుతారు.

ప్రభుత్వ ఉద్యోగం కోసం ప్రయత్నం చేసేవారిలో వందకి వందమంది దిగువమధ్య తరగతి వర్గం నుండి మరియు పేద వర్గాల నుండి ఉంటారు. చిన్నప్పటి నుండి అనేక సినిమా కష్టాలు అనుభవంచి, ఆ కష్టాలు తట్టుకోలేక వాటినుండి బయటపడాలని పోటీపరీక్షలు రాయడానికి సిద్ధమయిపోతారు. ఈ సిద్ధం అయ్యే దశలో వీరిని చెడగొట్టడానికి అనేకమంది మనుషులు అనేక రకాలయిన నెగిటివ్ కామెంట్‌లతో భయ పెట్టేస్తారు. ఈ దెబ్బకి చాలా మంది పూర్వ కష్టాలలోనే ఉండిపోతారు. పోటీపరీక్షలు రాయరు. చివరికి ఎక్కడో చోట చిన్న ప్రయివేట్ జాబ్ చూసుకొని జాయిన్ అయి శ్రమ దోపిడీకి గురి అవుతారు. యూత్‌లో ఇలాంటి వారే ఎక్కువ. కానీ దీనికి భిన్నంగా ఎవరెన్ని అడ్డుపుల్లలు వేసినా, ఎవరేమన్నా, సమాజం సూదులు గుచ్చినా తేలికగా తీసుకొనే మనస్తత్వం కలిగినవారు ఖచ్చితంగా గవర్నమెంట్ జాబ్ సాధించి తీరుతారు. గవర్నమెంట్ జాబ్ సాధనకు ఇలాంటి గట్స్ ఉన్నవారే కావాలి. రేపు జాబ్ ద్వారా పదిమందికి సేవ చేసేది ఇలాంటి వారే.

పోటీ పరీక్షల మొత్తం ప్రిపరేషన్ జర్నీలో అభ్యర్ధి తనతో తాను ఒక నిశ్శబ్ద యుద్ధమే చేయాలి. ఆ యుద్ధం తనతో తానే కాకుండా చుట్టుపక్కల వారితో కూడా చేయాల్సి ఉంటుంది. కావలసిన వారితోనూ నిశ్శబ్ధ యుద్ధం చేయవలసిందే. ఒకపక్క ఇలాంటి యుద్ధం చేస్తూనే పోటీ పరీక్షలకి సిద్ధం కావాలి. ఇప్పటివరకు గవర్నమెంట్ జాబ్ సాధించిన వారందరూ, సాధించబోతున్నవారు అందరునూ నిశ్శబ్ద యుద్ధం చేసిన, చేస్తున్న వారే. ఉదాహరణకు తెలంగాణ, ఎ.పి., ఉద్యోగార్ధులు ఇప్పుడు చేస్తున్నది ఇదే. విచిత్రం ఏంటంటే వీరందరూ నిశ్శబ్ద యుద్ధం చేస్తోంది తమతో తామే కాదు, సొసైటీతోనే కాదు, ప్రభుత్వంతో చేయాల్సిన పరిస్థితి. ప్రభుత్వానికి, నిరుద్యోగ యువతకు శృతి కుదరటం లేదు. ఎన్నికలకి ముందు ఎన్నో వరాలు ప్రకటించే ప్రభుత్వాలు ఆ వరాల మాయలో నిరుద్యోగ యువత నుండి ఓట్లు రాబట్టుకుంటున్నారు. ఆనక యుద్ధప్రాతిపదికన నిరుద్యోగులకి న్యాయం చేయవలసిన విషయాన్ని మరుస్తున్నారు. ఇది ఇప్పటిది కాదు, నిరంతరం జరుగుతున్నదే!

ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని అనేక హామీలు ఇవ్వటం వల్ల, ఆనక వాటిని ఫుల్‌ఫిల్ చేయడానికి చేసే ప్రయత్నంలో నిరుద్యోగులను వెనుకకు నెట్టేస్తున్నారు. సరిగ్గా ఇలాంటి నేపథ్యంలోనే యువత తీవ్రనిరాశకు గురవు తున్నారు. అస్సలు ఉద్యోగం వస్తుందా? రాదా? అనే హృదయవిదారక పరిస్థితి. చదవాలా? వద్దా? అనే సందిగ్ధ పరిస్థితి. సంవ త్సరాలు, సంవత్సరాలు కళ్ళ ముందే కరిగిపోతున్న పరి స్థితి. తలచుకుంటే భయం. అయినా రేపటి రోజు మీద చావని ఆశ. ప్రిపరేషన్‌తో స్నేహం, పుస్తకంతో ప్రేమ తప్పదు. ఇదొక విచిత్ర సందిగ్ధ పరిస్థితి.

మీరు గమనించవ లసినదేమంటే, జీవితంలో ఏ పరిస్థితి అయినా ఎక్కువకాలం ఉండదు. ఎంతటి గడ్డు పరి స్థితి అయినా ఒకదశ దాటిన తర్వాత మారిపోక తప్పదు. గడ్డుపరిస్థితిని సృష్టించిన ఆ దేవుడే అనంతరం మనలను అందనంత ఎత్తున పెడతాడు. ఇందు మూలముగా మనం మనలని ఒత్తిడికి గురి చేసుకోకూడదు. ఓర్పు అనేది చాలా కష్టంగా ఉంటుంది. కానీ మీకు తెలుసు. దాని ప్రతిఫలం తీయగా ఉంటుంది. గవర్నమెంట్ జాబ్ వస్తుంది. ఖచ్చితంగా వస్తుంది. కానీ ఎప్పుడు? ఇపుడున్న పరిస్థితులను బట్టి మనం చెప్పుకోవాలంటే ఒకటి–బలమయిన ఓర్పు ఉండాలి, జీవితంలో ప్రతిదానికి తొందర పడకూడదు, మెంటల్ బాలెన్స్‌ని పెంచుకోవాలి. ప్రశాంతంగా మనసుని పెట్టుకొని చదవాలి. చదివింది ఒకటికి రెండుసార్లు మననం చేయవలెను. ఇంతకన్నా చదివింది ఖచ్చితంగా నోట్సులో రాసుకోవాలి. చదివి వదిలేస్తే ఉపయోగం లేదు. మీరు రాత్రంతా నిద్ర కాచి చదివినా, లేక తెల్లవారుజామున లేచి చదివినా, అది నోట్సులో రాయకపోతే అంతా మాగ్జిమమ్ చీకటిలో కలిసిపోతుంది. కనుక చదవాలి, చదివింది రాయాలి. ప్రస్తుత పరిస్థితుల్లో పరీక్ష తేదీల కొరకే మనం సతమతమవుతున్నాం. “ఆ తేదీలు వచ్చేస్తాయి. అవి వెళ్ళిపోతాయి. కనుక మనం ఏదో పరీక్ష రాసేసాం, అమ్మయ్య, అయిపోయింది” అనుకునే వాళ్ళం కాదు కదా! గట్టిగా కొంచెం గట్టిగా పరీక్ష రాస్తాం కదా. జీవితంలో స్థిరపడాలి కదా! అది ఎంతగా అంటే గవర్నమెంట్ జాబ్ సాధించి లక్షలాది ఆపన్న హస్తాలను ఆదుకునేందుకు. ఇది గుర్తించండి– ఇపుడు ఎ.పి.లో ఉన్న తేదీలు తెలియని గ్రూప్–2 పరీక్షకు ప్రతిరోజూ టెన్షన్ కాదు, ప్రతిరోజూ మీ ప్రిపరేషన్‌కి బంగారమే. మీరు పరీక్ష రాయబోయే తేదీలకు, ఇపుడున్న ఈ మధ్య కాలం ఎంతో విలువైనది. ప్రతి ఐదు నిమిషాలు కూడా మీకు ముఖ్యమే. తేదీలు ఎపిపిఎస్సీ ఇస్తుంది. మీరు ప్రిపరేషన్‌లో కాన్ఫిడెన్స్ ఇవ్వాలి. ఇక్కడ కాలం ముఖ్యం. ఒక్కసారి పరీక్ష తేదీలు ప్రకటించారా!, ఇక మీరు సబ్జెక్టు రివ్యూ చేసుకోవటం తప్ప మరేమీ చేయలేరు. వన్స్ డేట్స్ ఇచ్చారా! పరీక్షకు పెద్దగా సమయం ఇవ్వకపోవచ్చు కూడా! కనుక గంటలు కొట్టక ముందే మీరు సిద్ధమ యిపోండి. రైలు బండి రావలసిన స్టేషన్‌కి ఖచ్చితంగా వచ్చి తీరుతుంది. కాకపోతే ఒక అరగంట లేటు. అంతే, అది వస్తుంది, వెళ్ళిపోతుంది. సిద్ధంగా ఉన్నవారిని ఎక్కించుకుంటుంది. మిగిలిన వారిని వదిలేసి వెళ్ళిపోతుంది.

పరీక్ష కూడా రైలుబండి వంటిదే. కనుక ఒకసారి రాపిడి చేసిన వేడివేడి వేళ్ళను కళ్ళకు రాసుకొని, ఉత్తేజంగా చదవండి. ఇపుడు ఉద్యోగం వస్తుందా? రాదా? మిమ్మల్నే ... చెప్పండి! ప్లీజ్!